
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


## జన్మదిన శుభాకాంక్షలు



బ్రిటిష్ కాలం నాటి గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి విశ్రాంత సూపరిండెంట్, ప్రముఖ రచయిత .....చిరకాల సన్నిహితులు, ప్రకాశం జిల్లా యద్దనపూడి - యనమదల కుటుంబీకుల బంధువులు "డాక్టర్ రమణ యశస్వి" కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
---నిమ్మరాజ చలపతిరావు, సీనియర్ జర్నలిస్ట్.


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 176 | ది.14-10-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 176 | Date : 14-10-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది: సీఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లిందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన తొలిసారి ఏపీకి వచ్చారని తెలిపారు. ఉండవల్లిలో భేటీ తర్వాత.. పున్నమిఘాట్లో నిర్వహించిన విజయవాడ ఉత్సవ్లో ఇద్దరు సీఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. పార్టీ పెట్టిన రెండేళ్లకే విజయ్ సీఎం అయ్యారని, తమిళనాడు అభివృద్ధికోసం కంకణం కట్టుకున్నారని కితాబిచ్చారు. విజయవాడ ఉత్సవ్ను అధికారులు, స్థానిక నేతలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. పొరుగు రాష్ట్రాలు కూడా బాగుండాలని తాము కోరుకుంటామని, మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని తెలిపారు. దుర్గమ్మ ఆశీస్సులతో గోదావరి-కావేరి అనుసంధానం జరుగుతాయని ఆకాంక్షించారు. ఐదు నదులు అనుసంధానం చేయాలన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నంబర్1 అవుతుంది ధీమా వ్యక్తం చేశారు.

**నదుల అనుసంధానం గురించి చర్చించాం: విజయ్..** నదుల అనుసంధానం గురించి సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తెలిపారు. 'అందరికీ నమస్కారం' అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. విజయవాడకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ప్రజలు ప్రతి చోటా ఘనస్వాగతం పలికారని చెబుతూ.. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు-విజయ్ భేటీ

- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చ
- చెన్నై తాగునీటి అవసరాలు తీర్చాలని కోరిన తమిళనాడు సీఎం





**అమరావతి, అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ముఖ్యమంత్రులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.

## స్థానిక సమరంపై వైయస్.జగన్ సుదీర్ఘ కసరత్తు

- అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల సన్నద్ధతపై చర్చలు
- పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు అబ్జర్వర్లతో విస్తృత చర్చలు



**తాడేపల్లి, అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడువైయస్.జగన్మోహన్‌రెడ్డి మరోమారు పార్టీ సీనియర్ నేతలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. మంగళ వారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు ఆయన పార్టీ నాయకులతో మాట్లాడారు. అభ్యర్థుల ఎంపిక, సమర్థవంతంగా ఎన్నికలను ఎదుర్కోవడంపై పార్టీకి చెందిన రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటరీ పార్టీ అబ్జర్వర్లతో చర్చించారు. జిల్లాల వారీగా ఈ సమావేశాలు జరిగాయి. సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు, పార్లమెంట్ అబ్జర్వర్లతో వైఎస్ జగన్ ముఖాముఖి చర్చలు జరిపారు. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికలను ఎదుర్కోవడంపై ఆయన వారికి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లకు, మున్సిపాల్టీలకు రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో వీటిపై ప్రధానంగా చర్చ జరిగింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన, అరాచకాలు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఇంకా రెండున్నరేళ్లగా రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గపాలన, వాటి పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఈ విషయంలో జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రతిపాదిత అభ్యర్థులకు కుల ధ్రువీకరణ, నోడ్యూ సర్టిఫికెట్ విషయంలో అధికారులతో అక్రమాలు చేయిస్తున్నారన్నారు. విశాఖపట్నంలో శశికళ అనే తాజా మాజీ కార్పొరేటర్ ఎస్సీ కులస్తురాలు అయితే, ఆమెకు ఓసీ కాపుగా సర్టిఫికెట్ ఇవ్వడం దీనికి నిదర్శనమన్నారు. దీనిపై పోరాడి పరిష్కారం దక్కించుకునేలోగా ఎన్నికల సమయం ముగుస్తుందని, చంద్రబాబు ఇలాంటి తప్పుడు విధానాలను అనుసరిస్తున్నాడని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని అంశాలపై రీజినల్ కో-ఆర్డినేటర్లు ఎప్పటికప్పుడు స్పందించాలని కోరారు. అసెంబ్లీ అబ్జర్వర్లు, పార్లమెంటు అబ్జర్వర్లు స్థానికంగా అందుబాటులో ఉండాలని నిర్దేశించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు చేస్తున్న అక్రమాలు, అరాచకాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ఉండాలని, వాటన్నింటినీ ప్రజల దృష్టికి తీసుకు రావాలని, లీగల్ టీంను అప్రమత్తం చేసి కోర్టుల ద్వారా వెంటనే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా విషయాన్ని వెంటనే ఎన్నికల కమిషన్‌తో పాటు, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఈ ప్రక్రియను మొత్తం రికార్డు చేయాలని నిర్దేశించారు. వైయస్సార్‌సీపీ నాయకులను, కార్యకర్తలను బైండోవర్లు పేరిట పోలీసులు వేధింపులకు దిగుతున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, చట్టాన్నిధిక్కరిస్తూ వ్యవహరించే వారిపై న్యాయపోరాటం తప్పదనే సందేశం ఇవ్వాలన్నారు. పార్టీ పట్ల అత్యంత విశ్వసనీయత, విధేయత ఉన్న వారికి అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాలని వైఎస్ జగన్ నిర్దేశించారు.

# గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**మంగళగిరి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్స్ రహదారిని అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన చీఎం-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. గౌరవ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ. 2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉంది. భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నాం.

## ఏపీకి వర్ష సూచన.. రానున్న మూడు రోజులు వానలు

**విజయవాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. బంగాళాఖాతంపై ఏర్పడిన ద్రోణితో పాటు ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు నమోదవుతాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, బుధవారం (అక్టోబర్ 14) పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలతో పాటు పోలవరం పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వర్షం సమయంలో చెట్లు, భారీ హోర్డింగుల కింద నిలబడవద్దని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే రైతులు, కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## వేలం ప్రకటన

**మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E.P. No:46 / 2024 IN O.S.No:175 / 2019

Between:

గంజాల పూర్ణచంద్రరావు --------D.H.R

And

కవిలికట్ట అజయ్ --------J.D.R

ఈ దిగువ షెడ్యూలు దాఖలా అస్తిని పై కోర్టు వారి ఎదుట ది.26-10-2026వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి వేలం వేయబడును. పాడుకొనదలచిన వారు పాటలో పాల్గొనవచ్చును.

**షెడ్యూలు:** క్రిష్ణాజిల్లా, బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మచిలీపట్నం మున్సిపాలిటీ ఏరియా 9వ వార్డు, బలరామునిపేట, మచిలీపట్నం యీ నెంబరు దావాలో J.D.R అయిన కవిలికట్ట అజయ్ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నటువంటి యీ నెంబరు దావా బాకీ క్రింద జప్తు కాబడి, వేలం జరుపవలిసిన స్థిరాస్తి వివరం

D.No:9/326 లో 347.8 చ.గ. లు గల నివేశన స్థలం మరియు అందులోని MADRAS TERRACED బిల్డింగ్ కు హద్దులు

**తూర్పు** : సాతులూరి ప్రభుదాస్ గారి 48.6 అ గల యింటిస్థలం
**దక్షిణం** : మెయిన్ రోడ్ 61 అ
**పడమర** : కేంపు రత్నం గారి 53 అ గల యింటిస్థలం
**ఉత్తరం** : శర్మ గారి 63 అ గల యింటిస్థలం

| | |
| --- | --- |
| D.H.R కిమ్మత్తు రూ | : 35,00,000/- |
| కోర్టు అమీనా కిమ్మత్తు రూ | : 50,00,000/- |
| రిజిస్ట్రారు వారి మార్కెట్ కిమ్మత్తు | : 59,11,800/- |

N.B. : 1) E.C దాఖలా 1వ ఎంట్రీ ప్రకారం ది.22-11-2018 వ తేదీన రూ.12,00,000/- లకు అనుముకొండ కన్యా ప్రమీలాదేవి పేర కవిలికట్ట అజయ్ ఆస్వాదినవు తనఖా దస్తావేజు రిజిష్టరు చేసియున్నాడు కావున సదరు తనఖాకు లోబడి పాడుకొనవలెను
2) E.C. దాఖలా 2వ ఎంట్రీ ప్రకారం ది.27-10-2017 వ తేదీన U.C.O. BANK MACHILIPATNAM BRANCH వారికి రూ .14,50,000/- చెలించినట్లుగా బాకీ రశీదు రిజిష్టరు కాబడినది కావున లోబడనవసరం లేదు.
3) E.C. దాఖలా 3వ ఎంట్రీ ప్రకారం ది.20-09-2014 వ తేదీన కవిలికట్ట అజయ్ U.C.O. BANK MACHILIPATNAM BRANCH వారి వద్ద రూ.14,50,000/- అప్పుగా తీసుకొని తిరిగి 2వ ఎంట్రీ ప్రకారం చెల్లించి వేసినారు కావున లోబడనవసరం లేదు.
4) E.C. దాఖలా 4వ ఎంట్రీ ప్రకారం ది.06-07-2011 వ తేదీన కవిలికట్ట అజయ్ పేరున, కవిలికట్ట వరజీవమని, కవిలికట్ట విజయ్, వాకముల్లి సూర్య కుమారి కలిసి రూ.3,84,750/- విలువ గల ఆస్తిని హక్కు విడుదల దస్తావేజు అయినందున లోబడనవసరం లేదు.

**Y.V.SIVA SUBRAHMANYAM**
D.H.R తరపున అడ్వకేటు, మచిలీపట్నం.
ఫోన్ : +91-9490069999, +91-9247999199.

## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

- జగన్మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తమిళనాడు సీఎం
- వేదాశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు అందజేసిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు
- సంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి భక్తులకు చేతులెత్తి అభివాదం చేసిన ముఖ్యమంత్రి



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ?ఇంద్రకీలాద్రికి విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు అధికారులు సాంప్రదాయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రధానాలయంలోకి తోడ్కొని వెళ్లారు. సంప్రదాయ వస్త్రధారణతో ఆలయానికి చేరుకున్న ఆయన, క్యూలైన్లలో ఉన్న భక్తులకు చేతులెత్తి నమస్కరిస్తూ అభివాదం చేశారు. అనంతరం అంతరాలయంలో శ్రీ అమ్మవారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. దర్శనానంతరం అనివేటి మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఆలయ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ సంయుక్తంగా తమిళనాడు ముఖ్యమంత్రికి శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు దివ్య చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, నగర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్తగా 22 డయాలసిస్ కేంద్రాలు

- రోగుల అవసరాలకు అనుగుణంగా కొత్త కేంద్రాల ఏర్పాటు
- పేదలకు ఉపశమనం-సేవల విస్తృతికి ప్రభుత్వ ప్రాధాన్యం
- 2025-26లో డయాలసిస్ సేవలకు రూ.197.88 కోట్లు వ్యయం
- ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.90.09 కోట్ల విలువైన సేవలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** మూత్రపిండాల(కిడ్నీ) వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం (పీఎంఎన్డీపీ) కింద కొత్తగా మరో 22 కేంద్రాలు త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రోగుల అవసరాలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో పిఎంఎన్‌డిపి కింద 61 కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. వీటికి అదనంగా కొత్తగా రానున్న 22 కేంద్రాల(మొత్తం 83) ద్వారా ఉచిత డయాలసిస్ (రక్తశుద్ధి) సేవలు పేదలకు మరింత చేరువ అవుతాయని వెల్లడించారు. ఇవి కాకుండా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 170 కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈ రెండు పథకాల కింద ఉచితంగా అందించే డయాలసిస్ సేవల నిమిత్తం 2025-26లో రూ.197.88 కోట్లు వరకు వ్యయమైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇటీవలి వరకు రూ.90.09 కోట్ల విలువైన డయాలసిస్ సేవల్ని పేద రోగులు పొందారు.

**కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 14 కొత్త కేంద్రాలు..** ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం కింద రాష్ట్రంలో 2019కు ముందు 28 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. 2019--24 మధ్య 19 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. 2024--25 నుంచి మరో 14 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా ఇప్పుడు 22 కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వీటిల్లో పలు కేంద్రాల ఏర్పాటులో న్యాయస్థానంలో విచారణ వంటి కారణాలతో జాప్యం జరిగింది. మొత్తం ఈ 22 కేంద్రాలను రోగులకు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క డయాలసిస్‌కు ప్రభుత్వం రూ.999 చొప్పున వ్యయం చేయనుంది. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒక్కో డయాలసిస్ సెషన్‌కు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు ఖర్చవుతుంది. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి నెలకు నాలుగైదు సార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా రక్తశుద్ధి సేవలు అందుబాటులో ఉండటం బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిస్తుంది.

**22 కేంద్రాలు.. ఎక్కడెక్కడంటే?..** పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం ఏరియా ఆసుపత్రి, చిత్తూరు జిల్లాలో పీలేరు ఏరియా ఆసుపత్రి, వైఎస్సార్ కడప జిల్లాలో జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రి, మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. కృష్ణా జిల్లాలో గన్నవరం సామాజిక ఆసుపత్రి, గుడివాడ ఏరియా ఆసుపత్రి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బాపట్ల జిల్లాలో అద్దంకి, రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రాలు, తిరుపతి జిల్లాలో రైల్వేకోడూరు, సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రకాశం జిల్లాలో కొండెపి, తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ, పల్నాడు జిల్లాలో వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రాలు, సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి, విజయనగరం జిల్లాలో బొబ్బిలి సామాజిక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నంద్యాల జిల్లాలో డోన్ ఏరియా ఆసుపత్రి, సున్నిపెంట సామాజిక ఆరోగ్య కేంద్రం, శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం, మడకశిర ఏరియా ఆసుపత్రిలలో కొత్తగా డయాలసిస్ సేవల్ని అందించనున్నారు.

**ఒక్కో కేంద్రంలో 5 డయాలసిస్ మెషీన్లు..** కొత్తగా ఏర్పాటు చేయనున్న ప్రతి కేంద్రంలో సుమారు రూ.85 లక్షల వ్యయంతో ఐదు డయాలసిస్ యంత్రాలు అందుబాటులోనికి వస్తాయి. వీటి ద్వారా రోజుకు 15 డయాలసిస్ సెషన్లు నిర్వహించే అవకాశం ఉంటుంది. దీంతో దీర్ఘకాలంగా డయాలసిస్ చేయించుకోవాల్సిన రోగులకు సమీప ప్రాంతాల్లోనే చికిత్స పొందే సదుపాయం కలుగుతుంది. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతోపాటు, రోగులు, వారి కుటుంబాలపై ప్రయాణ భారం, ఇతర ఖర్చులు తగ్గుతాయి.

## పద్మశాలి వీధిలో అన్నపూర్ణాదేవికి పూజలు జరిపిన వైసీపీ నాయకులు లకుం పవన్ దంపతులు



**విస్సన్నపేట,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పద్మశాలి వీధిలో విజయదశమి సందర్భంగా అన్నపూర్ణాదేవికి వైసిపి సీనియర్ నాయకులు లకుశీ పవన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రకాలు స్వీట్ లను తయారు చేయించి అమ్మవారికి సమర్పించారు. సాయం సమయంలో అమ్మవారికి భజనలతో కొలిచారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో చిట్యాల మారెమ్మ తల్లి అమ్మవారు



**విస్సన్నపేట,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల మారెమ్మ తల్లి అమ్మవారు విజయదశమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమివ్వడం జరిగిందని ఆలయ చైర్మన్ తెర్ల శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, వాసు బాబు ధనుంజయ్ జివిఆర్ ఆలయ ఈవో వి డిడి ప్రసాద్ తదితరులు భార్య క్యూ లైన్ లలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## తిరువూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి విరాళాలు



**తిరువూరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా: తిరువూరు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి ప్రముఖ ఇటుక బట్టీల వ్యాపారి రాంబాబు పదివేల ఇటుక రాళ్లు భవన నిర్మాణం కొరకు అందించాడు ఈ విరాళాలను తిరువూరు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వేముల రమేష్ ఏసు స్వీకరించారు. యూనియన్ భవన నిర్మాణానికి సహకారం అందించిన దాతకు యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కొండలమ్మకు సామూహిక కుంకుమార్చనలు, హోమాలు...



**గుడ్లవల్లేరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో అమ్మవారికి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవముల్లో భాగంగా మంగళవారం విశేషాభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, హోమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు దంపతులు, ఝఈఓ ఆకుల కొండలరావు దంపతులు, ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్-- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మచే శ్రీ అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. సహస్రనామ కుంకుమార్చన, శ్రీ గాయత్రీ మూల మంత్రహవనములను చేపట్టారు. అనంతరం భక్తులు అందరికి దేవస్థానము సిబ్బంది ప్రసాదములు అందజేశారు.

## శ్రీ గజలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ...



**గుడ్లవల్లేరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** దసరా నవరాత్రుల్లో భాగంగా వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి గజలక్ష్మి దేవిగా మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## అమ్మ వారికి సీనియర్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాంచందర్,గోపి, కవిత, నరేందర్ బల్ల,ప్రవీణ్, అజయ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు ప్రతిఫలం..

### -డా. బండి శ్యామసుందరరావుకు 'గేమ్ చేంజర్ - 2026' పురస్కారం

**గూడూరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న గూడూరుకు చెందిన ప్రముఖ సామాజికవేత్త, 'శ్రీకృష్ణ సేవా సమితి' ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బండి శ్యామసుందరరావు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన ప్రతిష్టాత్మక విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ ఆయనకు 'గేమ్ చేంజర్ - 2026' పురస్కారాన్ని ప్రదానం చేసింది. హైదరాబాద్ లోని ఎల్.వి.ప్రసాద్ ఫిల్మ్ ఛాంబర్ నందు కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జుకంటి అనిల్ కుమార్ గారి చేతుల మీదుగా, విశ్వగురు వరల్డ్ సంస్థ సీఈఓ సత్యవోలు రాంబాబు సమక్షంలో ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామసుందరరావు జీవన ప్రయాణాన్ని నెమరువేసుకుంటే... నెల్లటూరులోని ఒక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన, వ్యాపారంపై ఉన్న మక్కువతో డిగ్రీ (బీకాం) చదువుతున్న రోజుల్లోనే, 1985లో 'శ్రీరామ ఇంజనీరింగ్'ను స్థాపించారు. అంచెలంచెలుగా ఎదిగి కోటలో కూడా బ్రాంచిని ప్రారంభించారు. ఆ తర్వాత ఫుడ్ సెక్టార్‌లోకి ప్రవేశించి 'మయూరి స్వీట్స్ ఓ బేకరీ' ద్వారా వ్యాపారంలో సత్ఫలితాలు సాధించారు. తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాలన్న సదుద్దేశంతో 2009లో 'శ్రీకృష్ణ సేవా సమితి'ని స్థాపించి, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ అవార్డు రావడం పట్ల సంస్థ సీఈఓ సత్యవోలు రాంబాబు గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన శ్రీకృష్ణ పరమాత్ముడికి, పైలోకాల నుంచి తనను దీవిస్తున్న తల్లిదండ్రులు దివంగత బండి




కృష్ణయ్య-వనమ్మలకు, అమ్మమ్మ సింగపాటి లక్ష్మమ్మకు ఈ పురస్కారాన్ని అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. లాగే, తన సేవా కార్యక్రమాలకు వెన్నెముకగా నిలుస్తూ, సంపూర్ణ సహకారం అందిస్తున్న సతీమణి మహేశ్వరి, కుమారుడు లోకేష్, కోడలు కళ్యాణి, కుమార్తె గ్రీష్మ, అల్లుడు కాకు అవినాష్ తదితర కుటుంబ సభ్యులందరికీ ఆయన మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరువూరు మున్సిపాలిటీపై పసుపు జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అడుగులు!

- బీసీలకు ప్రాధాన్యత.. అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ.. మున్సిపల్ చైర్మన్ పీఠంపై టీడీపీ గురి!



**తిరువూరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపాలిటీ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. మున్సిపాలిటీ కేటాయింపులో బీసీలకు ప్రాధాన్యత లభించిందనే చర్చ నేపథ్యంలో, స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాత్రపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. బీసీ వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించే అంశం తిరువూరు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రేపు జరగనున్న మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల ఇంటర్వ్యూలపై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. గెలుపు అవకాశాలు, ప్రజల్లో ఉన్న ఆదరణ, పార్టీ పట్ల నిబద్ధత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఎంపిక చేయడం కీలకంగా మారనుంది. అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యే ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తారన్నది రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

**చంద్రబాబు, లోకేష్‌కు తిరువూరు విజయాన్ని కానుకగా ఇవ్వాలన్న లక్ష్యం!** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌కు తిరువూరు మున్సిపాలిటీ విజయాన్ని కానుకగా అందించాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు పనిచేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బూత్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేయడం, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం, సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయడం ఈ ప్రక్రియలో కీలకం కానుంది.

**మున్సిపల్ చైర్మన్ పీఠమే అసలు పరీక్ష!** అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ప్రచారం వరకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నాయకత్వం, పార్టీ నేతల సమన్వయం, స్థానిక నాయకుల సహకారం కీలక పాత్ర పోషించనున్నాయి. మున్సిపల్ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలంటే కేవలం రాజకీయ వ్యూహమే కాదు ప్రత్యక్ష పార్టీ కదలికలను పార్టీలో ఎమ్మెల్యే వ్యతిరేకించే వారి కదిలికలను కనిపెట్టుకుంటూ ముందుకు సాగాలి ఎమ్మెల్యే తన రాజకీయ చదరంగం ఎలా అమలు చేస్తారన్న ప్రశ్న రేకిస్తుంది తిరువూరు మున్సిపల్ రాజకీయం రేపటి అభ్యర్థుల ఇంటర్వ్యూలు కీలక ఘట్టంగా మారనున్నాయి అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## శాశ్వత పూజా మండపానికి వితరణ అందించిన టిడిపి సీనియర్ యువ నాయకులు ఎన్నార్తె వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామంలో శాలివాహన బజార్ (బీసీ కాలనీ) ముఖద్వారం వద్ద రెండు లక్షల 50 వేల రూపాయలతో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు శాశ్వత పూజ మందిరాన్ని నిర్మించడం జరిగిందని బీసీ సామాజిక పెద్దలు తెలియజేశారు. వినాయక చవితి, విజయదశమి పండుగల సమయంలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో పచ్చని మామిడి తోరణాలతో వేదమంత్రోచరణలు మధ్య దేవుళ్ళను ప్రతిష్టించుకుని అంగరంగ వైభవంగా నవరాత్రులు జరుపుకుంటామని చెప్పారు. అదేవిధంగా రాబోయే కాలంలో మహాశివరాత్రి ఉగాది దీపావళి శ్రీరామనవమి సంక్రాంతి సంబరాలు శాశ్వత పూజ మండపం వద్ద నిర్వహించుకుంటామన్నారు. గతంలో ఎండకు వానకు గాలులకూ తుఫానులకు షామియానాలతో ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదని గిరిబాబు చేసిన శాశ్వత పూజ మండపం నిర్మాణం ఏర్పాటుతో ఒకే పూజ మండపంలో పండుగల సమయంలో సంబంధిత విగ్రహాలను చిత్రపటాలను ఏర్పాటు చేసుకొని పండుగల చేసుకునేందుకు మా కుటుంబాలకు శాశ్వత వేదిక దేవుళ్ళ ఆశీస్సులతో ప్రసాదించారన్నారు. సంబంధిత పూజ మండప ప్రాంగణంలో గిరిబాబు తల్లిదండ్రులు రాణి అమ్మ వెంకటేశ్వరరావులు ప్రత్యేక పూజలు నిర్వహించడం తమకు మహదానందంగా మరపురాని మరువలేని మహోన్నత వరంగా ఉన్నది అన్నారు. ఆయనతోపాటు ఆయన కుటుంబానికి కుటుంబానికి ఆయురారోగ్యాలను అష్టఐశ్వర్యాలను వరాలందించి దేవదేవులు కల్పించాలని రాబోయే కాలంలో అత్యున్నత స్థాయికి మహోన్నతంగా ఎదగాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధాను సారం కోరుకుంటున్నామని వారు చెప్పారు.

## బందరు మేయర్ పదవి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలి..



**మచిలీపట్నం,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పీకాక్ రెసిడెన్సీలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పల్లపాటి వెంకట్రావు (చినబాబు) మాట్లాడుతూ బందరు మేయర్ పదవి బీసీ మహిళకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కావున మేయర్ పదవి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి యాదవ సామాజిక వర్గం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి ఎన్నో పోరాటాల్లో పాల్గొనదని కానీ సామాజిక వర్గానికి పార్టీ అంతగా ఉపయోగపడలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈసారైనా బందరు మేయరు పదవి "యాదవ" సామాజిక వర్గానికి కేటాయిస్తే, బందరు అభివృద్ధికి తమవంతు కృషి జరిపించగలమని ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుకి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత మొట్టమొదటి బందరు శాసనసభ్యులు తమ సామాజిక వర్గానికి చెందిన బొర్రా వెంకట్ స్వామి, తదనంతరం పార్లమెంట్ సభ్యులు కేపీ రెడ్డయ్య, మున్సిపల్ చైర్మన్ బచ్చుల అర్జునుడు ల తర్వాత తమ సామాజిక వర్గానికి పెద్దపీట వేయలేదని కానీ ఇప్పుడు అవకాశం వచ్చింది గనుక తమ సామాజిక వర్గానికి మేయర్ పదవి కేటాయించి బందరు అభివృద్ధిలో తమను భాగస్వామి చేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు బొర్రా శ్రీనివాసరావు,గొరిపర్తి రాము, అరేపు బుడ్డయ్య, దేవబోయిన కృష్ణ,ఎంపరాల సత్యనారాయణ,నీలపాల కృష్ణ, బోయిన సత్యనారాయణ, గంగుల నాంచారయ్య,బోయిన అంతర్వేది, డొక్కుతాతారావు, డొక్కు వెంకటేశ్వరరావు, గొరిపర్తి గోవిందరాజులు,తోట నాంచారయ్య,గడ్డం సుబ్బారావు మరియు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలు పరిష్కరించండి...

### ఏ డి కి కాంగ్రెస్ నాయకుల వినతి

**పెడన,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చేనేత జవుళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ బాబు ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం ఉపాధ్యక్షులు కార్యదర్శి కాలేపు సూరిబాబు ఆకురాతి జనార్ధన రావు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు.దుశాలువాకప్పి పూలబోకెలు అందించి చిరు సన్మానం చేసారు. అనంతరం రాష్ట్ర చేనేత కార్మికుల పెన్షన్లు నేతన్న నేస్తం కార్మికుల చేనేత గుర్తింపు కార్డులు గురించి సహకార సంఘాల బలోపేతం గురించి అయన దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే కార్మికులు ఎదురుకుంటున్న పలు విషయాలు పై చర్చించటం జరిగినది ముఖ్యంగా చేనేత కార్మికుల పెన్షన్ల విషయమై ప్రభుత్వ ఎలాంటి నిబంధనలు లేకుండా 50 సంవత్సరాలుకు అర్హత లబ్ది పొందేలా సరళీకృతం చెయ్యాలని ఏ డి ని కోరటం జరిగినది. పై విషయాలు పై ఏ డి కూడా సానుకూలంగా స్పందించటం జరిగినది



## ఆపదలో ఉన్న కుటుంబాలకు 8.50 కోట్ల సీఎం సహాయం నిధి



**పెడన,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలోని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.13,51,629 విలువైన చెక్కులను 33 మంది లబ్ధిదారులకు తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెడన నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,059 మంది లబ్ధిదారులకు రూ.8.50 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్దుల్ ఖయ్యుమ్ (హన్ను )యక్కల శ్యామలయ్య చందన నారాయణరావు యర్రా రాజా యక్కల బసవ తదితరులు పాల్గొన్నారు.

## నాడు మిలటరీ అధికారి- నేడు నియోజకవర్గ సేవకు శ్రీకారం



**విస్సన్నపేట,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** దేశ సరిహద్దుల్లో 23 ఏళ్ల పాటు అలుపెరగని సేవ చేసిన మిలటరీ అధికారి నేడు సొంత నియోజకవర్గంలో ప్రజాసేవకు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అతి త్వరలో తొలి అడుగు వేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. భారత సైన్యంలో వివిధ హోదాలలో పనిచేసిన ఆయన దేశ రక్షణలో కీలక పాత్ర పోషించి సైన్యం నుండి రిటైర్ అయిన తర్వాత కూడా విశ్రమించకుండా, సమాజ సేవ వైపు అడుగులు వేసేందుకు పథక రచన చేయడం జరుగుతోంది అతి త్వరలో తిరువూరు నియోజకవంగంలోని గ్రామాలలో పర్యటిస్తూ పేదలకు ఉచిత వైద్య శిబిరాలు యువతకు సైనిక స్ఫూర్తి కార్యక్రమా లు విస్సన్నపేట కోనేరు వంటి పర్యాటక అభివృద్ధికి వాకింగ్ ట్రాకర్ ఓపెన్ జిమ్ ఫల పుష్ప ఔషధ మొక్కలు ఏర్పాటు స్టీల్ మెస్ సోలార్ లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ తదితరాల ఏర్పాటుకు కృషి చేయడానికి శ్రీకారం చుట్టనున్నారు. సైనికుడిగా దేశాన్ని కాపాడాను, ఇప్పుడు పౌరుడిగా తమ గ్రామాన్ని తమ మండలాన్ని తమ నియోజకవర్గాన్ని బాగుచేయాలని సంకల్పించుకొని లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. స్నేహితులు సహితులు ఆయన సేవానిరతిని అభినందిస్తున్నారు. మాజీ సైనికుడి నుండి ప్రజాసేవకుడిగా ఆయన ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని సర్వత్ర అనుకుంటున్నారు.

## హెల్త్ క్లినిక్ ప్రారంభించిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో విలేజ్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాన్ని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ గరిమెళ్ళ లోకేశ్వరావు, వెంకటేశ్వరావు,గాది కృష్ణారెడ్డి, భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డీ,అల్లాడ శ్రీనివాసరావు,పగుట్ల ఏసోబు,మురుగుల ప్రసాద్, వెంపటి వేమన, సంబారు నాగలక్ష్మి,కొలికపోగు రత్న కిషోర్,విస్సన్నపేట మండల వైద్యాధికారి శ్రీనివాసరావు, డి ఈ లక్ష్మణరావు, హెల్త్ ,సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. వేమిరెడ్డిపల్లి గ్రామంలో 36 లక్షల నిధులతో నిర్మించే విలేజ్ హెల్త్ క్లినిక్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## కనుల పండుగగా అమ్మవారికి ఊంజల సేవ...



**గుడ్లవల్లేరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** దసరా నవరాత్రలను పురస్కరించుకుని భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో అమ్మవారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను ఘనంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించి పల్లకీ సేవను నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## ఐటీఐ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

**గుడివాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** 2026-27 విద్యా సంవత్సరానికి ఐటీఐ కోర్సుల్లో 7వ విడత అడ్మిషన్ల గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు కృష్ణా జిల్లా కన్వీనర్, కెబిఆర్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఓ. మంజులాదేవి తెలిపారు. కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో మిగిలిన సీట్ల భర్తీకి 10వ తరగతి, 8వ తరగతి పాసైన అభ్యర్థులు ఉఋుఎఎఉంంఉశీఅం.ఖజూ.ఃరశీఇ.ఉఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు చివరి తేదీ అక్టోబర్ 15 మధ్యాహ్నం 1 గంట వరకేనన్నారు. కౌన్సెలింగ్ అక్టోబర్ 15 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో నిర్వహిస్తామన్నారు. వివరాలకు 08674-295953, 8555952320 నంబర్లను సంప్రదించాలని కోరారు.



శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ ధర్మకర్త ఆంజనేయులు యాదవ్ మంగళవారం మాజీ మంత్రివర్యులు, సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రామ్మోహన్ చారి పాల్గొన్నారు. - వార్తా ప్రభ,, హైదరాబాద్

# ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ గ్రామం 286వ డివిజన్‌లోని గార్డెన్ బస్తీలో దసరా శరన్నవర్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గార్డెన్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఉత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి

**మూడో రోజు అన్నపూర్ణ దేవిగా భక్తులకు కటాక్షం** ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో కాలనీ పెద్దలు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# రోడ్డు మేస్త్రి నగర్‌లో 'గోనిది డైరీ మిల్క్ స్టోర్' ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రోడ్డు మేస్త్రి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'గోనిది డైరీ మిల్క్ స్టోర్'ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీశైలం గౌడ్.. ప్రజలకు ఎల్లప్పుడూ నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. వ్యాపారంలో మంచి లాభాలు ఆర్జించి ఆర్థికంగా మరింత ఎదగాలని కోరుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్టోర్ నిర్వాహకులు సతీష్, కొండప్ప, డివిజన్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, ఆసిఫ్, ఉదయ్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**- బిజెపి నాయకులు నర్వ పవన్**



**కూకట్ పల్లి, అక్టోబర్ 13(వార్తా ప్రభ):** కేపీహెచ్ బి కాలనీ మలేషియన్ టౌన్‌షిప్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లలో అర్హులైన పట్టభద్రుల కోసం మంగళ వారం ప్రత్యేక ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బిజెపి నాయకులు నర్వ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ అపార్ట్ మెంట్ లలో ఉన్న అర్హులైన పట్టభద్రుల ఓటర్లు నుండి విశేష స్పందన లభించింది. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్వ పవన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మార్పు రావాలంటే చురుకైన విద్యావంతుల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. యువత ముందుకు వచ్చి దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేశక్తి నేటి యువత లోనే ఉందన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి సహకరించిన పట్టభద్రులకు, కమ్యూనిటీ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# "ఫార్ములా రైడ్"తో మరింత వేగం పుంజుకుంటున్న 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్

- భారత్‌లో రూపొందుతున్న కొత్త మొబైల్ రేసింగ్ గేమ్
- గూగుల్ ప్లేలో ప్రీ-రిజిస్ట్రేషన్.. యాప్ స్టోర్‌లో ప్రీ-ఆర్డర్ ప్రారంభం







**హైదరాబాద్ : అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ గేమింగ్ రంగంలో మరో కొత్త అడుగు పడుతోంది. హైదరాబాద్‌కు చెందిన 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ (దీూజు: 540874) త్వరలో విడుదల చేయనున్న మొబైల్ రేసింగ్ గేమ్ లి"ఫార్ములా రైడ్"లిను ప్రకటించింది. వేగం, వ్యూహాత్మక నిర్ణయాలు, కెరీర్ పురోగతి, రియల్‌టైమ్ మల్టీప్లేయర్ వంటి ప్రత్యేక ఫీచర్లతో ఈ గేమ్‌ను రూపొందిస్తోంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారుల కోసం ప్రతిపాదిత వాణిజ్య విడుదలకు ముందుగా గూగుల్ ప్లేలో ప్రీ-రిజిస్ట్రేషన్, యాప్ స్టోర్‌లో ప్రీ-ఆర్డర్ అందుబాటులో ఉన్నాయి.

**వ్యూహమే విజయానికి కీలకం!** ఫార్ములా రైడ్‌లో కేవలం వేగంగా వాహనాన్ని నడపడం మాత్రమే కాకుండా, రేసింగ్‌లో వ్యూహాత్మక నిర్ణయాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. టైర్ల నిర్వహణ, పిట్‌స్టాప్ వ్యూహాలు, వాహనానికి జరిగే నష్టాన్ని ఎదుర్కోవడం, బ్రేకింగ్ పనితీరు, రేసును నియంత్రించే నిర్ణయాలు వంటి అంశాలను గేమ్‌ప్లేలో చేర్చనున్నారు. మారుతున్న ట్రాక్ పరిస్థితులకు అనుగుణంగా ఆటగాళ్లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది.

**ఆకట్టుకునే గేమింగ్ మోడ్‌లు** ఆటగాళ్ల అభిరుచులకు అనుగుణంగా పలు గేమింగ్ మోడ్‌లను అందించేందుకు ప్రణాళిక రూపొందించారు.- ఛాంపియన్‌షిప్ మోడ్: 10 జట్లు, 20 మంది డ్రైవర్లతో కూడిన రేసింగ్ సీజన్.- కెరీర్ మోడ్: వివిధ రేసింగ్ స్థాయుల్లో ముందుకు సాగుతూ కొత్త వాహనాలు, అప్‌గ్రేడ్‌లను అన్‌లాక్ చేసుకునే అవకాశం.- క్విక్ రేస్, క్లాసిక్ మోడ్‌లు: తక్కువ సమయంలో రేసింగ్ అనుభవాన్ని ఆస్వాదించే సదుపాయం.- రియల్‌టైమ్ మల్టీప్లేయర్: ఇతర ఆటగాళ్లతో పోటీ పడే అవకాశం.- అదనపు ఫీచర్లు: లీడర్‌బోర్డులు, విజయ సాధనలు, రోజువారీ బహుమతులు.

**భారతీయ గేమింగ్ ప్రతిభకు అంతర్జాతీయ వేదిక** సొంత గేమింగ్ మేధోసంపత్తి, మొబైల్ గేమింగ్ ఉత్పత్తుల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్న 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఫార్ములా రైడ్ మరో కీలక ప్రాజెక్టుగా నిలవనుంది. గేమ్ రూపకల్పన, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, దృశ్య కంటెంట్ నిర్మాణం, నాణ్యత నిర్ధారణ, ప్రచురణ విభాగాల బృందాలు ఈ ప్రాజెక్టులో భాగస్వాములయ్యాయి.

**ఆటగాళ్ల అభిరుచులకు అనుగుణంగా అభివృద్ధి** వేగవంతమైన రేసింగ్ సెషన్‌లను ఇష్టపడే వారితో పాటు, ఛాంపియన్‌షిప్‌లు, దీర్ఘకాలిక కెరీర్ పురోగతిని కోరుకునే ఆటగాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ గేమ్‌ను రూపొందిస్తున్నారు. విడుదల అనంతరం ఆటగాళ్ల అభిప్రాయాలు, పనితీరు గణాంకాలు, సాంకేతిక అంశాలు, ప్లాట్‌ఫామ్ విధానాల ఆధారంగా గేమ్‌ను మెరుగుపరచాలని కంపెనీ భావిస్తోంది. మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం. శంకర్ మాట్లాడుతూ "రేసింగ్ ఉత్సాహానికి మించిన అనుభవాన్ని అందించేలా ఫార్ములా రైడ్‌ను రూపొందిస్తున్నాం. ఆటగాళ్లు పోటీపడుతూ, అర్థవంతమైన వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, కాలక్రమేణా గేమ్‌లో ఎదిగే ఆసక్తికరమైన అనుభవాన్ని సృష్టించడంపై దృష్టి సారించాం. భారత్‌లో అభివృద్ధి చేసిన సొంత గేమ్‌లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్లకు అందించాలనే మా ఆకాంక్షకు ఈ గేమ్ ప్రతిబింబం" అని 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం. శంకర్ తెలిపారు.

# సుభాష్ నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాదయాత్ర

**మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ 130వ సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని 'వాసు లేఅవుట్' కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోయ్ యాత్రలో భాగంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. గతంలో సుభాష్ నగర్ వాసు లేఅవుట్ కాలనీ అభివృద్ధికి ఎన్నో వసతులు కల్పించామని గుర్తుచేశారు. నూతనంగా ఏర్పాటైన గల్లీలలో తాగునీటి సరఫరా, సీసీ రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులను త్వరలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలకు ప్రమాదకరంగా మారిన పాత విద్యుత్ తీగలను వెంటనే మార్చాలని, దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ పాదయాత్ర మరియు పర్యటన కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య, వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, కోల శ్రీకాంత్, సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మలతా రెడ్డి, కాలనీవాసులు భాస్కర్ రెడ్డి, హరీష్, రమణయ్య, రాంబాబు, శ్రీనివాస్, యోగేష్, ఆది నారాయణ, భాస్కర్ రావు, వెంకటేష్, వందన, స్వాతి, నిత్య, లక్ష్మీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే స్వయంభు స్వయంభు శ్రీ భద్రకాళి అమ్మవారు.

**తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలూరి జగన్.**

**అంగరంగ వైభవంగా స్వయంభు శ్రీ భద్రకాళి అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన.**



**తొర్రూరు అక్టోబర్ 13 (వార్తాప్రభ):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో స్వయంభుగా వెలసిన శ్రీ భద్రకాళి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే దేవతగా విలసిల్లుతున్నారని తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలూరి జగన్ అన్నారు. మంగళవారం ఉదయం ఆలయ పూజారి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పురోహితుల మంత్రోచ్చారణతో శ్రీ భద్రకాళి అమ్మవారి విగ్రహాన్ని పునః ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూలూరి జగన్ మాట్లాడుతూ మా తాతల కాలం నుండి కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా విశిష్ట పూజలు అందుకుంటున్నారని తొర్రూరు ప్రాంత ప్రజలే కాకుండా దాదాపు 3 జిల్లాల ప్రజలు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు. ఇప్పటికీ కోరిన కోర్కెలు తీర్చే దేవతగా తొర్రూరు ప్రాంతంలో విశిష్ట పూజలు అందుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవడంతో మనసుకు ప్రశాంతత మానసిక ఉల్లాసం పెంపొందుతాయని అన్నారు. ఈ విగ్రహ పునః పతిష్టాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి..

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి.**



**తొర్రూరు అక్టోబర్ 13 (వార్తాప్రభ):** పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి లు తెలిపారు. కాంగ్రెస్ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి హైదరాబాదులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం పట్ట భద్రుల నుంచి అత్యధికంగా కాంగ్రెస్ కు ఓట్లు పడేలా సహకరించాలని సర్వోత్తమ రెడ్డి కోరారు.నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేరకు నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ఏందిరా నిరుద్యోగులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కు వినియోగించు కునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి దసరాకు స్వగ్రామాలకు వచ్చే ఓటర్లను గుర్తించి నమోదు చేయిస్తామని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని సూచించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## సంతోష్ నగర్ లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా.

**భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా.**





**జవహర్ నగర్, అక్టోబర్ 13(వార్తా ప్రభ):** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జవహర్ నగర్ లోని సంతోష్ నగర్ కాలనీలో కొలువుదీరిన దుర్గామాత మండపంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన చేసి, ఆ తర్వాత భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జవహర్ నగర్ అభివృద్ధిలో ముందుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కాలనీ వాసులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో. రమణప్ప, నరసింహ గౌడ్, సుధాకర్, విజయ్, మనోజ్, అనిరుద్, శ్రీమన్నారాయణ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 13, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరినగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతనంగా చేపట్టనున్న పైప్‌లైన్ నిర్మాణ పనులకు డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను కార్పొరేటర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జగద్గిరిగుట్ట డివిజన్‌ను అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశానని తెలిపారు. తాగునీటి సరఫరా, సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు పలు మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలు తాగునీటి విషయంలో అప్రమత్తంగా ఉండి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ప్రతి ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా తనవంతు ప్రయత్నం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, తోక యాదగిరి, మనోజ్, మాయ కోటి ప్రభాకర్, బ్రహ్మయ్య, బి. ప్రభాకర్, కుమారస్వామి, సంతోష్, సత్తిరెడ్డి, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాదబ్రహ్మోత్సవం - 26 లో అలరించిన భక్తి, నృత్య వైభవం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ):** అన్నమాచార్య భావనా వాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాదబ్రహ్మోత్సవం--26లో మూడో రోజు కార్యక్రమాలు భక్తి, నృత్య వైభవంతో అలరించాయి.అక్టోబర్ 13న దివ్య తేజస్విని బృందం ప్రదర్శించిన 'శ్రీనివాస కల్యాణం' కూచిపూడి నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ప్రవచనకర్త పూజ్యశ్రీ శ్రీరామ యోగి, ఇన్సూరెన్స్ ఇన్ఫో బ్యూరో ఆఫ్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకట్ చెంగవల్లి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. శ్రీనివాసుడు, లక్ష్మీదేవి, పద్మావతి,నారదుడు, భృగు మహర్షి తదితర పాత్రలను కళాకారులు భావాభినయంతో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజు అన్నమాచార్య సంకీర్తనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. సంగీతం, నృత్యం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడం ప్రశంసనీయమన్నారు.నృత్యరూపకాన్ని ప్రదర్శించిన దివ్య తేజస్విని బృందాన్ని అభినందించారు.నాదబ్రహ్మోత్సవంలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 4.30 గంటలకు సహస్రనామ పారాయణాలు, అష్టోత్తరాలు, 6 గంటలకు సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.రాత్రి 8.30 గంటలకు హారతి, ప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగుస్తున్నాయి.అన్నమాచార్యుల 32 వేల సంకీర్తనల వైభవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే ఉత్సవాల లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# సంపాదకీయం

## ఈడీ వలయంలో వైసీపీ.. నాలుగు కేసులతో కంగారెత్తిస్తున్న కేంద్ర సంస్థ

కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్ నమోదు చేసిన కేసులు, విచారణలతో ప్రతిపక్షం వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవ్వాల్సిన సమయంలో ఎటువైపు నుంచి ఏ కేసు ముంచుకొస్తుందోనన్న టెన్షన్ ఆ పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ప్రధానంగా నాలుగు కేసులతో వైసీపీపై ఈడీ ముప్పేట దాడి చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇందులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి నిందితులను ఈడీ విచారణకు పిలుస్తుండటమే తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక హత్య కేసులో ఈడీ జోక్యం చేసుకోవడం బహుషా ఇదే తొలిసారిగా భావిస్తున్నారు. అదేవిధంగా మాజీ సీఎం జగన్మోహన రెడ్డికి చెందిన పాత కేసులను రోజు వారీ విచారణ చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం కూడా హాట్ టాపిక్ అవుతోందివైసీపీ నేతలకు చెందిన కేసులపై ఈడీ తీసుకుంటున్న చర్యలు రాజకీయంగా హాట్ హాట్ చర్చకు దారితీస్తున్నాయి. స్థానిక ఎన్నికల సమయంలో ఈ కేసుల విచారణ రచ్చకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్మోహన రెడ్డిని ఆయన సొంత జిల్లా, నియోజకవర్గంలో దెబ్బ తీసే లక్ష్యంతో మాజీ మంత్రి వివేకా హత్య కేసు మరోసారి తెరపైకి తీసుకువచ్చారా? అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో జగన్ రెడ్డి బంధువులు కూడా నిందితులకు ఉండటం, పులివెందుల, కడప మున్సిపల్ ఎన్నికల్లో వారి పాత్ర కీలకం కావడంతో ఈ సందేహాలు మరింత ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ప్రధానంగా కడప ఎంపీ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర రెడ్డి ఈడీ విచారణ ఎదుర్కొంటుండటమే వైసీపీని టెన్షన్ పెడుతోందని అంటున్నారు. కీలకమైన సమయంలో ఈడీ విచారణకు హాజరుకావాల్సివుండటంతో రాజకీయ వ్యూహాలకు తగిన సమయం కేటాయించలేకపోతున్నారని అంటున్నారు. అటు లిక్కర్ కుంభకోణంతోపాటు లిక్కర్ రవాణా స్కాంలో ఈడీ విచారణ వైసీపీ నేతలను ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. ఈ కేసుల్లో ఇప్పటికే మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ అరెస్టు అయిన విషయం తెలిసిందే. ఇదే కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు, చిత్తూరుకు చెందిన వైసీపీ కీలక నేత విజయానంద రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. వీరిపై ఎలాంటి చర్యలు ఉంటాయనే విషయమై క్లారిటీ లేకపోయినా, ఎన్నికలకు ప్రచారం చేయాల్సిన సమయంలో వైసీపీ నేతలకు ఈడీ విచారణ ద్వారా చికాకు పెట్టే వ్యూహం అమలు అవుతుందా? అన్న అనుమానాలే ఉత్కంఠ రేపుతున్నాయి. మొత్తం నాలుగు కేసుల విషయంలో ఈడీ దూకుడుగా వ్యవహరిస్తుండటం వైసీపీలో ఆందోళనకు కారణమవుతోందని అంటున్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డి కేసులను రోజువారీ విచారణ చేపట్టాలని ఈడీ కోరిన సమయం కూడా గమనించాల్సిన అంశమే అంటున్నారు. స్థానిక ఎన్నికల సమయంలో ఆయన ప్రచారం చేసే అవకాశం ఉండటం, పదిహేనేళ్ల క్రితం నాటి కేసులను తిరిగి చర్చకు తీసుకురావాలనే వ్యూహమే దీని వెనుక ఉండొచ్చునని అంటున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో చోటుచేసుకుందని ఆరోపిస్తున్న లిక్కర్ కేసు, వివేకా హత్య కేసులపై నిరంతరం ప్రజల్లో చర్చ జరిగేలా ఈడీ ద్వారా మరోసారి విచారణలు, అరెస్టులు చేయించడం ద్వారా వైసీపీపై ఒత్తిడి కొనసాగించాలని ప్రభుత్వ పెద్దలు వ్యూహారచన చేశారని అంటున్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఘనంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం చేసుకున్నారు సుమారుగా 2500 మంది భక్తులు అమ్మవారు కృపాకటాక్షాలతో దంపతులు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు పాల్గొన్నారు. మంగళవారం మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు లగడపాటి రాజగోపాల్ మరియు రాష్ట్ర నగరాల నాయకులు బాయన వెంకట్రావు కుటుంబ సభ్యులతో పట్టుచీర సారీ అమ్మవారికి సమర్పించారు అదేవిధంగా బిజెపి నాయకుల 46 వ



డివిజన్ అధ్యక్షులు దేవిని హరి దంపతులు శారీ రూపంలో అమ్మవారిని పూజించి భక్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకుని తీర్థ ప్రసాదలు స్వీకరించారు. కమిటీ సభ్యులు అందరూ అమ్మవారి సేవలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వచ్చిన ప్రతి భక్తులకి ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. అధ్యక్షులు పోతిన బేస్ కంఠేశ్వరుడు సెక్రటరీ తొత్తడి భరత్, కోశాధికారి బెవర సుధాకర్, కొరగంజి భాస్కరరావు తమ్మిన సూర్య కుమారి పిళ్ళా సరిత పణుకు రమా పిళ్ళా రవి ఈది బాబురావు కత్తెర సురేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దసరా మహోత్సవాల సేవలో జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి)** 3 వ రోజు దసరా మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి సేవలో జిల్లా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 750 మంది మరియు 60 మంది రెడ్ క్రాస్ వాలంటీర్లు మూడు షిఫ్టులలో సేవలందిస్తున్నారని జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు జిల్లా టూరిజం ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు క్యూ లైన్లు నియంత్రణ, అన్నదానం, మెడికల్ సేవలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ, పాల పంపిణీ, వికలాంగుల సేవలు, చంటి బిడ్డ పిల్లలకు సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, సరస్ మేళాలో వాలంటీర్ల సేవలో, విజయవాడ ఉత్సవ్ నందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా సేవలందిస్తున్నారు. సేవల పట్ల భక్తులు ఎంతో సంతృప్తిని



వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటరీల సేవలు పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా వాలంటీర్ల సేవలను అభినందించారు.

## ఎన్నికల విధానాలపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి )**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు పరిధిలో నిర్వహించనున్న 2026 రెండో సాధారణ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలపై మేయర్, వార్డు సభ్యుల రిటర్నింగ్ అధికారులు , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కు మంగళవారం మధ్యాహ్నం గవర్నర్పేటలో గల ఐవీ పాలస్ లో నగరపాలక సంస్థ ఎలక్షన్స నోడల్ ఆఫీసర్ మరియు అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు, ఎలక్షన్స్ ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ మరియు వేరేటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి హరీష్ ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేయర్ రిటర్నింగ్ ఆఫీసర్ మరియు హౌసింగ్ పి డి రజిని కుమారి, ఎ ఆర్ ఓ మరియు వెస్ట్ డి టీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో నామినేషన్ల స్వీకరణ, ఎన్నికలకు సంబంధించిన నివేదికల తయారీ, పోలింగ్ ప్రక్రియతో పాటు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, విధివిధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో మేయర్ ఎన్నికకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నిర్దేశిత సమయానికి శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలని ఎన్నికల అదుకారులు సూచించారు. అధికారులు ఆర్ ఓ హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలను పూర్తిగా తెలుసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ నిర్ణీత సమయానికి శిక్షణా వేదికకు చేరుకోవాలని, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు సన్నద్ధతతో ఉండాలని సూచించారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోంది: యార్లగడ్డ వెంకట్రావు

- 67 మంది లబ్ధిదారులకు రూ.60.21 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాసరపు చిన్నికి రూ.6 లక్షల సాయం అందేలా చర్యలు
- మేడేపల్లి జ్యోతి ఎముక మజ్జ మార్పిడి చికిత్సకు రూ.10 లక్షల సాయం కోసం ఎమ్మెల్యే చొరవ
- గన్నవరం నియోజకవర్గంలో రూ.1.265 కోట్లతో ఏడు రహదారుల నిర్మాణం కు శంకుస్థాపన



**గన్నవరం: అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ఈ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలసి ఆయన పంపిణీ చేశారు. బాపులపాడు మండలంలో 18 మందికి రూ.21,21,601, గన్నవరం మండలంలో 15 మందికి రూ.8,11,515, ఉంగుటూరు మండలంలో 13 మందికి రూ.15,70,156, విజయవాడ రూరల్ మండలంలో 20 మందికి రూ.14,64,096 మంజూరయ్యాయి. ఇతర నియోజకవర్గానికి చెందిన మరో లబ్ధిదారునికి రూ.53,600 మంజూరైంది. మొత్తంగా 67 మందికి రూ.60.21 లక్షల మేర ఆర్థిక సాయం అందింది. కోదాడ వద్ద బస్సు ప్రమాదం లో చనిపోయిన ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన యాసరపు చిన్నికి రూ.6 లక్షల ఆర్థిక సాయం అందేలా యార్లగడ్డ వెంకట్రావు కృషి చేశారు. అదే మండలానికి చెందిన మేడేపల్లి జ్యోతికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స కోసం రూ.10 లక్షల సాయం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడి సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు . పేద కుటుంబాలు వైద్య ఖర్చుల కారణంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అర్హులకు ప్రభుత్వ సాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) ప్రాంగణంలో అంతర్గత బీటీ రహదారుల నిర్మాణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ, బీటీ రహదారుల నిర్మాణ పనులకు యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. మొత్తం ఏడు పనులకు రూ.1.26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టనున్నారు.

ఇందులో గన్నవరం సీహెచ్‌సీ ప్రాంగణంలోని అంతర్గత బీటీ రహదారులకు వి.బి.-జీ రామ్-జీ నిధుల నుంచి రూ.60 లక్షలు కేటాయించారు. గన్నవరం గ్రామపంచాయతీ పరిధిలో ముసునూరి సుబ్బారావు ఇంటి స్థలం నుంచి గుడిసె రామారావు ఇంటి వరకు 50 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి రూ.4 లక్షలు, మస్తాన్ ఇంటి నుంచి కొలిపాక సీతారామయ్య ఇంటి వరకు 70 మీటర్ల రహదారికి రూ.6 లక్షలు కేటాయించారు. కొత్తగూడెం గ్రామ పరిధిలోని మెట్లపల్లి కొత్త కాలనీలో 130 మీటర్ల అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఉంగుటూరు మండలం తుట్టగుంట గ్రామపంచాయతీ రోడ్డు నుంచి గ్రామం వరకు కిలోమీటరు పొడవున బీటీ రహదారి నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని నారాయణపురం పరిధిలో 280 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి రూ.18 లక్షలు, మల్లవల్లి గ్రామంలోని కొత్త మల్లవల్లి పరిధిలో 60 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి రూ.3.50 లక్షలు కేటాయించారు. గ్రామాల్లో రహదారి సదుపాయాలను మెరుగుపరచి ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## వైభవంగా చండీయాగ మహోత్సవాలు





**విజయవాడ పశ్చిమ అక్టోబరు 13: (వార్త ప్రభ ప్రతినిధి)** కెబిఎన్ కాలేజీ ప్రాంగణంలోని వీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో ఎస్.కె.పి.వి.వి. హిందూ హై స్కూల్స్ కమిటీ నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహో త్సవాలు అత్యంతవైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం అన్నపూర్ణా దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. తొలుత కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యాగశాలలో చండీసప్తశతీ హోమం నిర్వహించారు. అనంతరం జరిగిన సామూహిక కుంకుమార్చనలో కళాశాల విద్యార్థినులు సుమారు 200 మంది పాల్గొని, భక్తిశ్రద్ధలతో లలితా అమ్మవారికి కుంకుమార్చన చేసారు. సాయంత్రం ప్రదోషకాలంలో అమ్మవారికి పంచహారతులు సమర్పించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి బాబా విజయ్ కుమార్, కెబిఎన్ కాలేజీ సెక్రటరీ టి.శ్రీనివాసు, ఇంజినీరింగ్ కాలేజీ సెక్రటరీ చిట్టా అమర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు ద్వారకాతిరుమల నుంచి సారె సమర్పణ



**,విజయవాడ, అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా శరన్నవరాత్రి పవిత్ర ఉత్సవాల వేళ ఇంద్రకీలాద్రిపై జగన్మాత కనకదుర్గమ్మకు ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం తరఫున మంగళవారం సారె తీసుకువచ్చారు. శ్రీవారి క్షేత్రం నుంచి జగన్మాతకు సారె సమర్పించడం రెండు పుణ్యక్షేత్రాల మధ్య ఆధ్యాత్మిక అనుబంధాన్ని, భక్తి సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే విశేషంగా నిలిచింది. ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ సూరనేని వెంకట నివృతరావు సహా దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. శరన్నవరాత్రుల వేళ జగన్మాతకు సారె సమర్పించడం ద్వారా అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ భక్తి సంప్రదాయానికి ప్రాధాన్యమిచ్చారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ పుణ్యక్షేత్రాల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక కానుకలు, సంప్రదాయ సమర్పణలు ఉత్సవ వైభవాన్ని మరింత ఇనుమడింపజేస్తున్నాయి. జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ, ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యానుగ్రహం సమస్త ప్రజలపై ఉండాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

## సరస్ మేళాకు వచ్చే వారికి స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందిస్తున్నాం

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి )**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం భవానీపురంలోని పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్ మేళాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్టోబర్ 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్ మేళాలో వివిధ రాష్ట్రాల నుంచి లఖ్‌పతి దీదీలు పాల్గొననున్న నేపథ్యంలో, వారికి, మేళా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మేళాకు విచ్చేసే లఖ్‌పతి దీదీలు, సందర్శకులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా తాగునీటి నాణ్యతను పరిశీలించారు. తాగునీటిని ఎప్పటికప్పుడు పరీక్షించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న నీటినే సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మేళా జరిగే అన్ని రోజులలో తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా

## బాడిత శంకర్ నియామకం

### పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ విధేయులకే కార్పొరేట్ సీట్లు కేటాయింపులు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ ఎన్నికల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా బాడిత నియమించినట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బాడిత శంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ సమావేశాలుగా ముగ్గురిని, నిర్వాహక దళ్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా 32 మందిని, సపోర్టింగ్ టీమ్ సభ్యులుగా ఐదుగురిని నియమించినట్లు తెలిపారు. కచ్చితంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికవుతున్న ప్రతి ఒక్క కార్పొరేటర్ గెలుపు విషయంలో కీలకపాత్ర పోషించి వారి గెలుపే దిశగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి)** నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ ఓ సీ లను మంజూరు చేయిస్తున్నారు భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ వించి పేటకు చెందిన మాడుగుల విష్ణు చైతన్య మెరుగైన వైద్యం కోసం 7.27 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న చైతన్యకు త్వరితగతిన ఎల్ ఓ సీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న బోయపాటి శ్రీను

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 13 :(వార్త ప్రభ ప్రతినిధి)** ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను మంగళవారం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం మీడియా పాయింట్లో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దసరా పండుగ అంటే మైసూర్ గుర్తుకు వచ్చేదన్నారు. ప్రస్తుతం అదే స్థాయిలో విజయవాడ నగరంలో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్, సరస్ బజార్ వంటి కార్యక్రమాల నిర్వహణతో విజయవాడ ఖ్యాతి దేశవ్యాప్తంగా విస్తరిస్తుందన్నారు. దేవస్థానం పాలకమండలి చైర్మన్ బొర్రా గాంధీ ఆలయ మర్యాదలతో శ్రీనుకు స్వాగతం పలికారు

# ఎన్నికలపై ప్రజలకు అవగాహన

## పారి పాకలో పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన డి.ఎస్.పి ఏబిజి తిలక్



**రౌతులపూడి అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పెద్దాపురం డీఎస్పీ, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మరియు రౌతులపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిబ్బందితో కలిసి కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలంలోని పారుపాక గ్రామంలో ఉన్న అతి సున్నితమైన పోలింగ్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి ఏబిజీ తిలక్ ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను పరిశీలించి, గతంలో ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, గ్రామంలోని పరిస్థితులు, ప్రజల మధ్య సత్సంబంధాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై స్థానికులతో చర్చించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు లేదా వర్గాల మధ్య వివాదాలకు దూరంగా ఉండాలని, ఇతరులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకూడదని అధికారులు ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, నిరాధారమైన వార్తలు మరియు రెచ్చగొట్టే సందేశాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపవద్దని సూచించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, ఓటర్లను బెదిరించినా, ఎన్నికల శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే ప్రయత్నాలు చేసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, ప్రజల భద్రతకు మరియు శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని అధికారులు స్పష్టం చేశారు.

**కాకినాడ జిల్లా పోలీస్ ప్రజలకు విజ్ఞప్తి:** ఎన్నికల సమయంలో శాంతి, సంయమనం పాటించండి. ప్రజాస్వామ్య విలువలను గౌరవించండి. చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖకు సహకరించండి.

## రెడ్డిగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.



**రెడ్డిగూడెం, అక్టోబర్ 13(వార్తాప్రభ ప్రతినిధి ):**మైలవరం శాసనసభ్యులు,రాష్ట్ర అధికార ప్రతినిధి,.వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చొరవతో 29 మంది లబ్ధిదారులకు మొత్తం15,60,000 లు చెక్కులుమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,జానల పాటి.వేణుగోపాల రెడ్డి చేతుల మీదుగా పంపిణీచేశారు.రెడ్డిగూడెం గ్రామంలోని మండల పార్టీ అధ్యక్షులు స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి , ద్వారా మంజూరైన చెక్కులు, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరం కాకుండా ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు, కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కృత్తివెన్ను మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### పాల్గొన్న ఉప్పాల రాము




**పెడన అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను మెయిన్ సెంటర్లో ఉన్న కూనసాని కృష్ణ కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన కృత్తివెన్ను మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమై పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం వంటి అంశాలపై చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మనోధైర్యం నింపుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారులివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైలా రత్నకుమారి జెన్యావుల ఝాన్సీ పిన్నింటి మహేష్ కూనసాని గరుడ ప్రసాద్ జల్లా భూపతి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడకు గోదావరి జలాలు.. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### అమృత్ 2.0 పథకంలో రూ.228 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు

### ఏటిమొగలో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ, అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతోపాటు, భవిష్యత్తులో పెరిగే జనాభా అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.228 కోట్లతో అమృత్ 2.0 పథకం కింద తాగునీటి ప్రాజెక్టును చేపడుతున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. నగరంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ ఏటిమొగలో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీటి సరఫరా, మరికొన్ని ప్రాంతాలకు సక్రమంగా తాగునీరు అందకపోవడం వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని కొండబాబు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించేందుకు సుమారు 45 కిలోమీటర్ల దూరం నుంచి గోదావరి జలాలను పైప్‌లైన్ ద్వారా తీసుకొచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఇందుకోసం ఎంత వ్యయమైనా వెనుకాడకుండా, నగర ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కాకినాడ నగరంలో ప్రస్తుతం ఉన్న 23 వాటర్ ట్యాంకులతోపాటు, ఏటిమొగలో నిర్మించనున్న కొత్త వాటర్ ట్యాంకు ద్వారా నీటి నిల్వ, సరఫరా సామర్థ్యం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. కొత్త ట్యాంకు 10 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో అదనంగా నీటిని అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక అవసరాలకు సరిపడేలా తాగునీటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాలకు నీరు సరఫరా చేసే సమయంలో ఇతర ప్రాంతాలకు నీరు అందకపోవడం వంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కొండబాబు పేర్కొన్నారు. నీటి సరఫరాలో సమన్వయాన్ని మెరుగుపరచడంతోపాటు, అవసరమైన ప్రాంతాల్లో పైప్‌లైన్లను అభివృద్ధి చేసి ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా చేపడుతున్న రూ.228 కోట్ల తాగునీటి ప్రాజెక్టు కాకినాడ నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ ఈ పి వెంకట్రావు, ఈఈ కనకారావు, మాచిరాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, ఆడదాడి శివ, అంగాడి దుర్గారావు, మల్లాడి చిన్న, కోనాడ ప్రకాష్,చింతపల్లి తాతారావు, బొడ్డు శివాజీ, చొక్కా గిరి, సీకోటి సింగ్, పంతాడి రాజు, తుమ్మల సునీత, పినపోతు జీవారత్నం, ఓలేటి పాండు, సంఘాని నాగేశ్వరరావు, పినపోతూ రాము, పట్టా ధనలక్ష్మి, ఆదం సతీష్, కోపనాతి నాగ కుమారి, పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 19 వేల 137/- రూపాయలు విరాళం.



**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 13( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగు అన్నదానం కు ప్రకాశం జిల్లా పునూరు గ్రామ వాస్తవ్యులు షేక్ హుస్సేన్ బి శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి నిత్య అన్న ప్రసాద వితరణకు రూ.14,021/- రూపాయలు మరియు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర పట్టణ వాస్తవ్యులు బండి భవిక యే ష్ణ 5,116 /రూపాయలు విరాళముగా ఆలయ కార్య నిర్వహణ అధికారి జి వి డి ఎన్ లీలా కుమార్ సూచనలు మేరకు ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ సూపరిండెంట్ వి.నగేష్ ల సమక్షంలో అందజేశారు.. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్ధుల కృష్ణమోహన్, ఆలయ అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు...

## పాక్ పెళ్లిళ్లలో ఒక్కటే వంటకం!




ఇస్లామాబాద్: పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు ఇంకా సాధారణ స్థితిలోకి రాకపోవడంతో ఇంధన కొరత నానాటికీ పెరిగి పాకిస్థాన్ సంక్షోభంలో కూరుకుపోతోంది. ఈ క్రమంలోనే ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే ఇంధన అలవెన్సుల్లో 50 శాతం కోత విధించింది. ఇతర భత్యాలనూ 5 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఆర్మీ, చట్టాలను అమలుచేసే యంత్రాంగాలతోపాటు అత్యవసర సేవలు అందించేవారికి మినహాయింపు ఉంటుంది. వివాహాలను కేవలం ఒకే ఒక్క వంటకంతో సరిపెట్టాలని ప్రభుత్వం ప్రజలను కోరింది. అధికారిక విదేశీ పర్యటనలపై మూడు నెలలపాటు నిషేధం విధించింది. అత్యవసరమైతే ఎకానమీ క్లాసులోనే ప్రయాణించాలని షరతు పెట్టింది. వీలైనంత వరకు వర్చువల్‌గానే సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరింది. విదేశీ అతిథులు వచ్చిన సందర్భాల్లో మినహా.. అధికారిక విందులపైనా నిషేధం కొనసాగనుంది. సెమినార్లు, శిక్షణ కార్యక్రమాలు, కాన్ఫరెన్సుల పేరిట అనవసర ఖర్చులు చేయ రాదని స్పష్టం చేసింది. దుకాణాలు, వాణిజ్య సముదాయాలను రాత్రి 9 గంటలలోపే మూసివేయాలని కోరింది. రెస్టారెంటులు, కేఫ్‌లకు మాత్రం 11 గంటల వరకు అనుమతి ఉంటుంది.

## నూకాలమ్మ ఆలయ పునర్నిర్మాణంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మురళీ రాజు







**ప్రత్తిపాడు అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గంశ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి ఆలయం పున:నిర్మాణం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి మురళీరాజు. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వైసీపీ సీనియర్ నేత గాబు గంగ ఆహ్వానం మేరకు కత్తిపూడి పాత కొత్తూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లిఆలయం పున:నిర్మాణం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూకాలమ్మ తల్లిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాబు కృష్ణ ,శంఖవరం మండలం వైఎస్సార్సీపీ సోషల్ మీడియా అధ్యక్షులు జీలకర్ర లక్ష్మణ్ ,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ కోచ్ దరఖాస్తులు ఆహ్వానం

**కాకినాడ అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ జిల్లాలో గల వెయిట్ లిఫ్టింగ్ ఖేలో ఇండియా సెంటర్ నందు ఖాళీగా ఉన్న వెయిట్ లిఫ్టింగ్ కోచ్ పోస్టు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఎస్ డివో సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత గల కాకినాడ జిల్లా అభ్యర్థులు ఈ క్రింది తెలిపిన ఈమెయిల్ కు apkh-eloindia@gmail.com, kisce.ap@gmail.ocm ఈ నెల 25 లోగ పంపగలరు. ఇతర వివరములకు శాప్ వెబ్ సైట్ http://sports.ap.gov.in నందు చూచుకోవాలని ఆయన తెలిపారు.

## హూతీల దెబ్బ.. ప్యాలెస్‌లు మార్చుతున్న సౌదీ యువరాజు..



దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా సౌదీ అరేబియాపై హూతీ తిరుగుబాటుదారులు విరుచుకు పడుతున్నారు. దీంతో సౌదీ ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (వీదీూ) ఎప్పుడు ఏ రాజభవనంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రత్యేకంగా ఎంపిక చేసిన భద్రతా బృందం ఆయన్ను రక్షించేందుకు ఎప్పటికప్పుడు బంకర్లు, పటిష్ఠ భద్రత ఉన్న వేర్వేరు ప్యాలెస్‌లకు తరలిస్తోంది. సౌదీ (ఝబుఖ చాత్ఝుఎఝు)లోని విమానాశ్రయాలు, ఇంధన మౌలిక సదుపాయాలు, నౌకామార్గాలే లక్ష్యంగా హూతీలు దాడులు చేస్తున్నారు. ఇటీవల రియాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన దాడిలో దాదాపు 13 మంది మృతి చెందగా.. 300 మందికిపైగా గాయపడ్డారు.

## ఈ నెల 20 వరకు సాయుధ బలగాలను ఇక్కడే ఉంచండి...

### కేంద్ర హోంశాఖకు దిల్లీ పోలీసుల లేఖ

దేశ రాజధానిలో ఆందోళనల నేపథ్యంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల మోహరింపును ఈ నెల 20 వరకు పొడిగించాలని దిల్లీ పోలీసులు కోరారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు లేఖ రాసినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. ఆందోళనలు పెరిగే అవకాశం ఉందనే నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటంతోపాటు, ఉద్రిక్తతలకు తావులేకుండా ఉండేందుకే గడువు పెంచాలని కోరినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న 273 కంపెనీల బలగాల మోహరింపు గడువు సోమవారంతో ముగిసింది. జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం, పార్లమెంట్ హౌస్, ఇండియా గేట్ వంటి ప్రాంతాల్లో నిరసనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున.. ఈ 273 సీఏపీఎఫ్ కంపెనీల మోహరింపును పొడిగించాలని లేఖలో పేర్కొన్నారు.

## చక్కా వెంకట నాగ వరలక్ష్మీ ప్రయాణం ఎటువైపు?

### జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల్లో ఏ పదవిపై గురి?



**జగ్గయ్యపేట అక్టోబర్ 13(వార్తప్రభ)**జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చక్కా వెంకట నాగ వరలక్ష్మి రాజకీయ ప్రయాణంపై స్థానికంగా ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. గతంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు సాగుతారన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**చైర్మన్ పదవికా.. వార్డు కౌన్సిలర్ స్థానానికా?** జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా? లేక వార్డు కౌన్సిలర్‌గా బరిలోకి దిగుతారా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే, ఆమె పోటీ చేసే పదవిపై ఇప్పటివరకు అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

**దుర్గగుడి పాలకమండలిలో సేవలు**గత ప్రభుత్వ హయాంలో దుర్గగుడి పాలకమండలి సభ్యురాలిగా పనిచేసిన చక్కా వెంకట నాగ వరలక్ష్మికి రాజకీయ, సామాజిక రంగాల్లో అనుభవం ఉంది. కరోనా సమయంలోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు స్థానికంగా గుర్తింపు పొందారు.

**ఆర్యవైశ్య ప్రముఖులతో పరిచయాలు**అంతర్జాతీయ స్థాయిలోని ఆర్యవైశ్య ప్రముఖులతో పరిచయాలు ఉండటం కూడా ఆమె గురించి చర్చకు మరో అంశంగా నిలుస్తోంది. ఈ పరిచయాలు, గతంలో చేసిన సేవా కార్యక్రమాలు, రాజకీయ అనుభవం రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలా ప్రతిఫలిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

**ఏ వ్యూహంతో ముందుకు సాగుతారు?**ప్రస్తుతం ఆమె ఏ రాజకీయ పార్టీలోనూ చురుకుగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమైన సమాచారం లేకపోవడంతో, స్వతంత్రంగా పోటీ చేస్తారా? ఏదైనా పార్టీ మద్దతు తీసుకుంటారా? లేక మరో రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తారా? అన్న అంశాలపై ఉత్కంఠ నెలకొంది. చక్కా వెంకట నాగ వరలక్ష్మి ఎన్నికల బరిలోకి దిగుతారా? దిగితే చైర్మన్ పదవిని లక్ష్యంగా చేసుకుంటారా, లేక వార్డు స్థాయి నుంచే రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తారా? ఈ ప్రశ్నలకు ఆమె అధికారిక ప్రకటనతోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జగ్గయ్యపేట రాజకీయాల్లో ఆమె తదుపరి అడుగు ఏమిటన్నది రానున్న రోజుల్లో తేలనుంది.



సమాచార రాష్ట్ర కమిషన్ చావలి సునీల్ కుమార్ చేతుల మీదగా ఉత్తమ ప్రతిభ కనబరుస్తు సమాచార హక్కు చట్టం ద్వారా అవగాహనకల్పిస్తూ, పేదప్రజలకు సమాచార దరఖాస్తులద్వారా న్యాయం చేయటానికి కృషి చేస్తున్న ఫోరం ఫర్.ఆర్. టీ.ఐ జాతీయ కార్యదర్శి బీ.బీ.వీ. నరసింహారావుని దుశాలువా, మెమొంటో అందించి రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ చావలి సునీల్ కుమార్ సత్కరించిన చిత్రం - **వార్తా ప్రభ,గుడివాడ**

# చిక్కవరం చిన్నారుల మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి: యార్లగడ్డ

- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం చెక్కులు అందజేత
- బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ
- అక్రమ మట్టి తవ్వకాలతో ఏర్పడిన లోతైన గుంతలే ప్రమాదానికి కారణమయ్యాయి : యార్లగడ్డ
- చిన్నారుల మృతిపై ఆధారాలున్నా చర్యలు తీసుకోకపోవడం బాధాకరం
- అక్రమ తవ్వకాలకు బాధ్యులను గుర్తించి అరెస్టు చేయాలి
- బాధిత కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం, స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకున్నా : యార్లగడ్డ
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు
- రాజకీయాలకంటే మానవత్వమే ముఖ్యం: యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం: అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)** చెరువులో అక్రమ తవ్వకాల కారణంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన దుప్పుల వినయ్‌కుమార్ (14), బిళ్ల మోహన్‌సాయి (15), ముచ్చ వెంకట జోసెఫ్ (15) కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2 లక్షల చొప్పున పరిహారం చెక్కులను మంగళవారం వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. చిక్కవరం గ్రామంలో మార్చి 3న జరిగిన ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడం వల్ల ఏర్పడిన లోతైన గుంతల్లో పడి ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. డబ్బు సంపాదించాలనే దురాశతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పనులకు పాల్పడటం క్షమించరాని నేరమన్నారు. అక్రమ తవ్వకాల వల్ల అమాయకుల ప్రాణాలు పోతే, అందుకు బాధ్యులైన వారు శిక్షకు గురికావాల్సిందేనని స్పష్టం చేశారు. మనుషుల ప్రాణాలను పణంగా పెట్టి సంపాదించే డబ్బు నీచమైనదని, ఇలాంటి ఘటనలకు కారణమైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులో ఒకేచోట 15 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వడం వల్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కాలువలు, నదుల్లో ప్రమాదవశాత్తూ జరిగే ఘటనలకు, అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతల్లో పడి చిన్నారులు ప్రాణాలు కోల్పోవడానికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఇలాంటి ప్రమాదాలను సాధారణ ఘటనలుగా పరిగణించకూడదని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలోనూ చెరువుల్లో పడి పలువురు చిన్నారులు మృతి చెందారని, చిక్కవరం ఘటనతో కలిపి ఇలాంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన పిల్లల సంఖ్య 54కు చేరినట్లు తెలిపారు. ఈ ఘటనలు సమాజాన్ని ఆలోచింపజేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నారులు విద్యార్థులు కావడంతో పరిహారం మంజూరు విషయంలో ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు యార్లగడ్డ తెలిపారు. సాధారణంగా కుటుంబానికి ఆదాయం సంపాదించే వ్యక్తి మృతి చెందినప్పుడు పరిహారం ఇచ్చే నిబంధనలు ఉన్నాయని, చిన్నారుల విషయంలో అలాంటి నిబంధనలు వర్తించవని అధికారులు తెలిపినట్లు వివరించారు. అయినప్పటికీ బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరగా, ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేశారని చెప్పారు. ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. తమ పిల్లల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకున్న తర్వాతే పరిహారం స్వీకరిస్తామని బాధిత కుటుంబాలు గతంలో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కుల గడువు మూడు నెలలు మాత్రమే ఉండటంతో, ఆ గడువు ముగిసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయంతో మళ్లీ సంప్రదించి కొత్త చెక్కులు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు పరిహారంతో పాటు ఇళ్ల నిర్మాణానికి కూడా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు యార్లగడ్డ తెలిపారు. ఒక



కుటుంబానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.2.50 లక్షలతో ఇల్లు మంజూరైందన్నారు. మరో కుటుంబానికి ఎస్సీ కాలనీలో స్థలం కేటాయించినట్లు చెప్పారు. మూడో కుటుంబానికి కూడా స్థలం కేటాయించాలని స్థానిక తహసీల్దారును ఆదేశించినట్లు వివరించారు. స్థలాలు పొందిన కుటుంబాలకు గృహ నిర్మాణ పథకం కింద రూ.2.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాల్లో ఒక మహిళ గతంలో జరిగిన మరో ప్రమాదంలో తన కుమారుడిని కోల్పోయిందని, కుటుంబానికి ఆసరా లేకపోవడంతో కుమార్తె చదువును కూడా కొనసాగించలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం, సమాజం అండగా నిలవాలని అన్నారు. చిక్కవరం చెరువులో అక్రమ తవ్వకాలకు సంబంధించి ఆధారాలు ఉన్నప్పటికీ, బాధ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయకపోవడం బాధాకరమని యార్లగడ్డ అన్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరనున్నట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో చెరువులో ఎంత లోతు వరకు తవ్వారో గుర్తించడం కష్టమేమీ కాదన్నారు. ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను పూడ్చి, చెరువును సురక్షితంగా మార్చాలని సూచించారు. రెండు మూడు రోజుల్లోగా చెరువును సరిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు వెల్లడించారు. ఇటీవల విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన కొమ్మారెడ్డి రాందేవ్, ఆయన తల్లి అరుణ, ఏడాది వయసున్న చిన్నారి మహాత్రు మృతి చెందడం పట్ల కూడా యార్లగడ్డ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ఈ ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపిందన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించినప్పుడు అక్కడి పరిస్థితులు హృదయవిదారకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ కూడా సంఘీభావం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇలాంటి విషాద ఘటనలు జరిగినప్పుడు రాజకీయాలకు అతీతంగా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యార్లగడ్డ అన్నారు. కుటుంబం విషాదంలో ఉన్న సమయంలో రాజకీయ కార్యక్రమాలను వాయిదా వేసి, బాధితుల బాధను పంచుకోవాలని సూచించారు. ముందుగా మనమంతా మనుషులమని, ఆ తర్వాతే రాజకీయ పార్టీలకు చెందినవారమని పేర్కొన్నారు. మానవత్వానికి ప్రాధాన్యమివ్వాలని అన్నారు. చిక్కవరం ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు న్యాయం జరగడంతోపాటు, ఇలాంటి ఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి!

**పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి నష్టపరిహారం అందించాలి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు గంగుల తిరుపతి యాదవ్ ప్రభుత్వాలను కోరారు. ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో జిల్లాలో వరి, పత్తి తదితర పంటలు ఎండిపోయాయని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు ఆశించిన దిగుబడులు రాక తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న నష్టాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని కోరారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని గంగుల తిరుపతి యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సందర్శకులతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన కథక్,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.అర్చన మిశ్ర శిష్య బృందం గణేశ వందన, దుర్గస్తుతి తదితర కథక్ అంశాలను ప్రదర్శించగా, ప్రవల్లిక శిష్య బృందం పూర్వరంగం, అంబే జగదాంబ, తారంగం తదితర కూచిపూడి అంశాలతో మెప్పించింది.

## మహబూబ్‌నగర్ జిల్లాలో పరిధి దాటి వైద్యం.. ఐదు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల మూసివేత

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 13 (వార్తాప్రభ):** నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్న ఐదు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు మంగళవారం మూసివేశారు. ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన కేంద్రాల్లో యాంటీబయోటిక్ ఇంజక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్స్, నెబ్యులైజర్ సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు





**మల్కాజిగిరి : అక్టోబర్ 13:(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజ్ గిరి నియోజకవర్గం గౌతంనగర్ డివిజన్ లో మైనంపల్లి హనుమంత రావు నాయకత్వం నచ్చి ఎ. కే మురుగేష్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఆటో యూనియన్ నాయకుడు ఏ శ్రీనివాస్, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిని సీనియర్ పార్టీ నాయకులు. డివిజన్ ప్రెసిడెంట్ వై ప్రవీణ్, మిర్యాల రాంచందర్, కె నాగరాజ్, బాలరాజు, కృష్ణ గౌడ్, కొమరన్న, లక్ష్మణ్, శంకర్ యధగిరిగౌడ్, ప్రవీణ్ గ్యార, యాదగిరి పి, రాములు మహిళా నాయకురాలు లక్ష్మి, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేళ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**- మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు పనుల పరిశీలన**

**వేములవాడ, అక్టోబర్ 13: (వార్తా ప్రభ ప్రతినిధి)**బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు తెలిపారు.

# కుటుంబం ముందున్న అసలు ముప్పు



ప్యాన్ ఇండియా సినిమాలు వాయిదా పడటం సహజమే కానీ ఆదర్శ కుటుంబం ఏకే 47 లాంటి రీజనల్ మూవీ ఇంత ఆలస్యం జరగడం అభిమానులకు ఆశ్చర్యం కంటే ఎక్కువ షాక్ కి గురి చేసింది. అక్టోబర్ 2, 9 వదిలేశారు సరే ఇప్పుడు కొత్త డేట్ ఏంటనే దాని గురించి రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. కొందరు అక్టోబర్ 30 అంటుండగా, నవంబర్ 20 కూడా పరిశీలనలో ఉందని ఇటీవలే తెలిసిన అప్డేట్. అదైనా అధికారికంగా ప్రకటించారా అంటే లేదు. దసరా తర్వాత చెబుతారట. సరే ఇదంతా ఓకే కానీ కుటుంబం ముందు రాబోయే రోజుల్లో అసలు ముప్పు ఒకటుంది. పోస్ట్ పోన్ల వల్ల ఇప్పటికే బజ్ విషయంలో వెనుకబడిన ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కి ఓపెనింగ్స్ అదిరిపోవాలంటే ఆ స్థాయిలో హైప్ సృష్టించాలి. ఈ విషయంలో టీమ్ బాగా వెనుకబడి ఉంది. ఎప్పుడో జనవరిలో వచ్చే తన సినిమా గురించి అనిల్ రావిపూడి ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇస్తూ హుషారు తెస్తుంటే ఇటు త్రివిక్రమ్ కనీస హడావిడి కూడా చేయకుండా మౌనంగా ఉంటున్నారు. ఎంత వెంకటేష్ సినిమా అయినా సౌండ్ చేయకుంటే పనవ్వని పరిస్థితిలో ఉన్నాం మనం. కాకా మీద ఉన్నంత అంచనాలు విశ్వంభరకు ఎందుకు లేవంటే సమాధానం అందరికీ తెలుసు. మెగాస్టార్ ఇమేజ్ కన్నా ఎక్కువ కంటెంట్ మీద జనంలో ఉన్న ఆసక్తి బిజినెస్, ఓపెనింగ్స్ ని శాసిస్తోంది. ఇది ఆదర్శ కుటుంబంకు కూడా వర్తిస్తుంది. నారాయణమ్మ పాటకి రీచ్ బాగానే ఉన్నా మరీ సోషల్ మీడియాని ఊపేసే స్థాయిలో రెస్పాన్స్ తెచ్చుకోలేదు. ఇది ఒకరకంగా మైనస్సే. ఇంకా బ్యాలన్స్ పాటలు వదలాలి. ట్రైలర్ సిద్ధం చేయాలి. ప్రీ రిలీజ్ ఈవెంట్ ఎక్కడ చేయాలనేది ప్లాన్ చేసుకోవాలి. థియేటర్ బిజినెస్ క్లోజ్ చేయాలి. ముఖ్యంగా పోటీ లేకుండా చూసుకోవాలి. ఇన్ని ఒత్తిళ్ల మధ్య సరైన డేట్ సెట్ చేసుకోవడం అంత సులభంగా లేదు. వెంకటేష్ చూస్తేనేమో జనవరి 12 విడుదల షూట్ లో యమా బిజీ అయిపోయారు. నాగవంశీ జైలర్ 2 హడావిడి తగ్గే దాకా ఫ్రీ అయ్యేలా లేరు. సో దగ్గుబాటి అభిమానులకు ఇంకొన్ని రోజులు ఎదురు చూపులు తప్పవు.

# కళ్యాణ్ నెమ్మదించినా ఇబ్బంది లేదు



మొదటి మూడు రోజులు డీసెంట్ టాక్ తో దూసుకెళ్లిన కామ్రేడ్ కళ్యాణ్ నిన్న సోమవారం నుంచి బాగా డ్రాప్ అయినట్టు నెంబర్లు చెబుతున్నాయి. ఇవాళ గంటకు కేవలం వెయ్యి నుంచి పన్నెండు వందల దాకా బుక్ మై షో టికెట్లు అమ్ముడుపోవడం కొంచెం ఇబ్బంది కలిగించే పరిణామమే. నిర్మాణ సంస్థ ప్రకటించిన దాని ప్రకారం నిన్నటితోనే ఇరవై కోట్ల గ్రాస్ మార్క్ దాటేసిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ ఆల్రెడీ బ్రేక్ ఈవెన్ దాటేసినట్టే. ఇకపై వచ్చే వసూళ్లు లాభాల్లో లెక్కేసుకోవచ్చని ట్రేడ్ వర్గాల సమాచారం. ఇక్కడ సానుకూలంగా పని చేసిన విషయం ఒకటుంది. శ్రీవిష్ణు సినిమాలు రీజనబుల్ గా బిజినెస్ చేసుకుంటాయి. అత్యాశకు వెళ్ళిపోయి ఎక్కువ రేట్లకు అమ్మడం లాంటివి నిర్మాతలు చేయరు. బడ్జెట్లు కూడా పరిమితంగానే ఉంటాయి. కామ్రేడ్ కళ్యాణ్ ఈ స్ట్రాటజీని బాగా వాడుకుంది. తన నప్పని జానర్ లో మృత్యుంజయ్ చేసి ఫ్లాప్ చూసిన శ్రీవిష్ణు తిరిగి తన ఫన్ మోడ్ లోకి రావడం మంచి పరిణామం. ఆ నమ్మకమే టాక్ తో సంబంధం లేకుండా వారాంతం కలెక్షన్లను తీసుకొచ్చింది. అయితే ఒక్క మాట గుర్తుంచుకోవాలి. శ్రీవిష్ణు ఇకపై మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్ ల విషయంలో వ్యవహరించాలి. సామజవరగమనకు చూసిన ఆప్లాజ్ మళ్ళీ తన ఇంకో సినిమాకు రాలేదు. ఆ రేంజ్ టాక్ వస్తే ఇప్పుడున్న పరిస్థితుల్లో శ్రీవిష్ణు ఈజీగా ముప్పై నలభై కోట్ల మార్కుని దాటేయొచ్చు. కానీ కామ్రేడ్ కళ్యాణ్ లాంటివి ఆ ఫీట్ చేయడానికి సరిపోవు. నవ్వించడం వరకు ఓకే కానీ కాన్సెప్ట్, స్టోరీ పరంగా ఈ మూవీ గురించి మిక్స్ రెస్పాన్స్ వచ్చిన నిజాన్ని దాచలేం. ఇక ఈ వారంలో వరసగా దసరా రిలీజులున్నాయి. జైలర్ 2, రణబాలి, క్రేజీ కళ్యాణం, గరివిడి లక్ష్మి ఇలా వరసగా క్యూ కట్టేయడంతో కామ్రేడ్ కళ్యాణ్ ఇంత పోటీలో రెండో వారం పికప్ చూపించడం అంత ఈజీ కాదు. కాకపోతే పండగ సెలవులు ఉన్నాయి కాబట్టి ఉన్నంతలో యూత్, పిల్లలను లాగే ఛాన్స్ ఉంటుంది. కొత్త రిలీజుల టాక్ ఎలా ఉందనేది ఇక్కడ కీలకంగా మారుతుంది. శ్రీవిష్ణు తర్వాతి సినిమా ఫ్యామిలీ ప్యాక్ 2027 సంక్రాంతి విడుదలకు రెడీ అవుతున్న సంగతి తెలిసిందే.

# సత్తా చాటుతుందంటే మొహం చాటేసింది



విజయ్ సేతుపతి హీరోగా తమిళంలో అక్టోబర్ ఒకటి విడుదలైన బత్తా రెండు వారాలు పూర్తి చేసుకోవడానికి దగ్గరగా ఉన్నా వసూళ్లు మాత్రం ఆశించినంత గొప్పగా లేకపోవడం ట్రేడ్ వర్గాలను నిరాశ పరుస్తోంది. ఒరిజినల్ వెర్షన్ హైదరాబాద్ లో చూసిన మూవీ లవర్స్ తో మొదలుకుని చెన్నైలో క్రిటిక్స్ దాకా బత్తా మీద ప్రశంసల జల్లు కురిసింది. అద్భుతంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా ఎందరో పోస్టులు పెట్టారు. తెలుగు డబ్బింగ్ కోసం ప్రయత్నాలు జరిగాయనే టాక్ కూడా వచ్చింది. తీరా చూస్తే ఇప్పటిదాకా బత్తా వరల్డ్ వైడ్ గ్రాస్ ముప్పై కోట్లు కూడా దాటాకపోవడం ఆందోళనకు గురి చేస్తోంది. ఇంత పాజిటివ్ టాక్ వచ్చిన తర్వాత ఎలాంటి సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. పక్క రాష్ట్రంలో ప్రేమద ఊరల్లీ కన్నా మంచి ఉదాహరణ అక్కర్లేదు. కానీ దానికన్నా బెటర్ టాక్ వచ్చిన బత్తా ఇంత నెమ్మదిగా ఉండటం విచిత్రమే. విజయ్ సేతుపతి వరస ఫ్లాపుల ప్రభావం మార్కెట్ ప్లస్ ఆడియన్స్ మీద పడిందని పంపిణీదారులు భావిస్తున్నారు. చూస్తుంటే మన భాషలో బత్తాని చూసే ఛాన్స్ లేనట్టే కనిపిస్తోంది. ఈ నెల చివరి వారంలో ఓటిటి రిలీజ్ జరిగే అవకాశం ఉండటంతో అనువాదం చేసినా థియేటర్ పరంగా లాభం ఉండకపోవచ్చు. పైగా జైలర్ 2, రణబాలి, గరివిడి లక్ష్మి, క్రేజీ కళ్యాణం అంటూ దసరా పండక్కు మన దగ్గర హడావిడి ఎక్కువగానే ఉంది. ఆదర్శ కుటుంబం ఏకె 47 అక్టోబర్ 30 వచ్చే అవకాశాలు ఉన్నందున బత్తాకు ఎక్కడా స్పేస్ లేదు. సో డిజిటల్ లో వచ్చే దాకా ఎదురు చూడటం తప్ప వేరే ఆప్షన్ లేదు. అయినా డిజాస్టర్ల ఎఫెక్ట్ విజయ్ సేతుపతి మీద గట్టిగానే కనిపిస్తోంది. లేదంటే బత్తాకొచ్చిన టాక్ కి కనీసం అరవై డెబ్భై కోట్ల మార్కు అందుకోవాల్సింది. అందులోనూ పెద్దగా కాంపిటీషన్ లేని టైంలో ఆ అవకాశాన్ని వాడుకోకపోవడం విచిత్రమే. ఒక స్కూల్ బాత్ రూమ్ లో చిక్కుకున్న కరుడుగట్టిన రౌడీకి, అతను అలా కావడానికి కారణమైన ఒక చిన్న పిల్లాడికి మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా మంచి భావోద్వేగాలతో బత్తా రూపొందించారు దర్శకుడు బాలాజీ తరనీంతరన్.

# డెకాయిట్ తర్వాత దర్శనం లేదేంటి



కొన్నేళ్ల క్రితం టాలీవుడ్ లో మారుమ్రోగిన పేరు మృణాల్ ఠాకూర్. సీతారామం బ్లాక్ బస్టర్ అయ్యాక హాయ్ నాన్న విజయం సాధించడంతో తను స్టార్ లీగ్ లోకి ఈజీగా వెళ్ళిపోతుందని అందరూ భావించారు. అయితే ఫ్యామిలీ స్టార్ రూపంలో పెద్ద షాక్ తగలడం ఊహించని పరిణామం. కల్కి 2898 ఏడిలో మొక్కుబడి పాత్ర చేయడం తనకు వర్కౌట్ కాలేదు. ఈ ఏడాది డెకాయిట్ రూపంలో డీసెంట్ హిట్ అయితే దక్కింది. కాకపోతే పాత్ర పరంగా ఉన్న డిఫరెంట్ ట్విస్ట్ అభిమానులకు అంతగా కనెక్ట్ కాలేదు. సరే వీటి సంగతలా ఉంచితే మృణాల్ ఠాకూర్ ఈ మధ్య తెరమీద కనిపించడం లేదు. ముఖ్యంగా సౌత్ ఆఫర్లను ఒప్పుకోవడం లేదు. అల్లు అర్జున్ రాకాలో ఉందనే ప్రచారం ముందు నుంచి జరుగుతోంది కానీ మీడియా అడిగితే మటుకు మాట దాటవేస్తోంది కానీ కన్ఫర్మ్ గా చెప్పడం లేదు. ఇన్ సైడ్ టాక్ అయితే బన్నీతో నటించడం నిజమే కానీ, యూనిట్ అఫీషియల్ గా చెప్పేదాకా బయట ఎక్కడా రాకా గురించి మాట్లాడకూడదనే కండీషన్ వల్ల అందులో ఆర్టిస్టులు ఓపెన్ కావడం లేదు. ఇదిలా ఉండగా మృణాల్ కు హిందీలో 2026 అచ్చిరాలేదు. దో దివానే షెహర్ మే, హే జవానీతో ఇష్క్ హోనా హై రెండూ దారుణంగా బోల్తా కొట్టాయి. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పూజా మేరీ జాన్ డైరెక్ట్ ఓటిటి రిలీజ్ జరుపుకుంటే సోషల్ మీడియాలో పెద్దగా సౌండ్ లేదు. సో ఉన్నంతలో డెకాయిట్ ఒకటే కాస్త రిలీఫ్ కలిగించింది. కథ ప్రకారం అయితే కల్కి 2లోనూ మృణాల్ ఠాకూర్ ఉండాలి. దర్శకుడు నాగ్ అశ్విన్ ఏమైనా మార్పు చేశారా లేక తీసుకుంటారానేది వేచి చూడాలి. తొమ్మిది నెలలుగా ఎలాంటి సినిమాలు ఒప్పుకోలేదని చెబుతున్న మృణాల్ ఠాకూర్ ఇకపై మరింత సెలెక్టివ్ గా ఉంటానని చెబుతోంది. మధ్యలో రెండు మూడు స్పెషల్ సాంగ్స్ వచ్చినా నో చెప్పేసింది. అయినా దక్షిణాది నుంచి మంచి ఛాన్సులు వస్తున్నప్పుడు వాటిని కాదని పదే పదే బాలీవుడ్ కే ప్రాధాన్యం ఇవ్వడం ఆమెకు ఫ్లాపులను మూటగడుతోంది. గత ఏడాది చేసిన ఒకే మూవీ సన్నాఫ్ సర్దార్ 2 కూడా ఘోరంగా తుస్సుమంది. మరి రాకా అయినా కోరుకున్న బ్రేక్ ఇస్తుందేమో.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి, కమీషన్, గౌరవ భృతి పెంచాలని కోరుతూ బాపులపాడు మండల రేషన్ డీలర్లు మంగళవారం తహసీల్దార్ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. క్వింటాలుకు కమీషన్ రూ.200కు పెంచాలని, గ్రామీణ డీలర్లకు నెలకు రూ.5 వేలు, పట్టణ డీలర్లకు రూ.7,500 గౌరవ భృతి ఇవ్వాలని కోరారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని, రేషన్ కార్డుల మ్యాపింగ్ లోపాలను సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డోర్ డెలివరీ సేవలకు అదనపు రుసుము, పెండింగ్ బకాయిల చెల్లింపు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్నేపల్లి శేఖర్, కార్యదర్శి ఆకునూరి మాణిక్యాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు ధారవతు హరికృష్ణ, నల్ల పార్వతితో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా యాదవ నాయకులు వెంకటయ్య పుట్టినరోజు వేడుకలు



**గిద్దలూరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** గిద్దలూరు నియోజకవర్గంలో యాదవ ముద్దుబిడ్డ యాదవ్ నాయకుడు స్నేహశీలి యాదవ్ కుటుంబం అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడే ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు ఓబిలిపోయిన వెంకటయ్య యాదవ్ పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గం నాయకులు జింకా వెంకటేశ్వర్లు యాదవ్ నంద్యాల ఈశ్వరయ్య యాదవ్ నంద్యాల శ్రీనివాసులు యాదవ్ కొత్తకోట పోలయ్య యాదవ్ మహేంద్ర యాదవ్ బొంతా వెంకటేష్ యాదవ్ నంద్యాల వీరయ్య యాదవ్ విజయరామరాజు యాదవ్ ఆవల రాజు యాదవ్ ఉమామహేశ్వరరావు యాదవ్ బంగాల బాలయ్య యాదవ్ గంగయ్య యాదవ్ రంగారావు యాదవ్ శ్రీధర్ యాదవ్ కడిదం శ్రీనివాసులు యాదవ్ మరియు యాదవ సంఘ సభ్యులందరూ పాల్గొని కేక్ కటింగ్, శాలువాలు మరియు దండలు మరియు మెమోంటో తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి -తహసీల్దార్ కు వినతిపత్రం



**గుడివాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుడివాడ టౌన్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గుడివాడ మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీలర్లు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీలర్ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసమే వినతిపత్రం అందజేసినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టౌన్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త మురళీకృష్ణ, కోశాధికారి షేక్ అబ్దుల్ కలాం, సభ్యులు షేక్ సుభాని, ముప్పిడి రామ్మోహనరావు, అయ్యప్ప, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ(సప్తగిరి) బ్యాంకు పెడన బ్రాంచ్



**పెడన,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** పెడనలో గుడూరు రోడ్డులో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ (సప్తగిరి) బ్యాంకును కొలుకులవారి వీధిలోని కొమ్మూరు సాంబశివరావు ఇంట్లో ఏర్పాటు చేసిన నూతన భవనంలోకి మార్చారు. బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ పి.రాజలక్ష్మి గుడివాడ రీజినల్ మేనేజర్ కె.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పెనుమూడి సాయిబాబు నూతన బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించారు. బ్యాంకింగ్ సేవలను ఖాతాదారులకు మరింత చేరువ చేయాలన్నారు.

## అన్న పూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మ..



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీ దేవి శరన్నవరాత్రులులో భాగంగా పెనుగంచిప్రోలు పడమర బజారు అంబేద్కర్ డౌన్ సెంటర్ నందు శ్రీ కనకదు-ర్గ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మండపం నందు ?? వ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి గా భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని మంగళవారం మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేస్తాం

### -మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం స్థానిక ఎన్నికల సమన్వయకర్త పులిపాక ప్రకాష్ బాబు



**మైలవరం,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగరవేయడమే తమ తక్షణ కర్తవ్యమని స్థానిక సంస్థల ఎన్నికల మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం స్థానిక ఎన్నికల సమన్వయకర్త పులిపాక ప్రకాష్ బాబు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ మైలవరం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జనసేన పార్టీ బలంగా ఉందని, దీంతో ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీల అభ్యర్థుల ను టీడీపీ వారితో సమానంగా తీసుకొని జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలియజేశారు. కొండపల్లి మున్సిపాలిటీలో కూడా మేజర్ స్థానాలలో జనసేన పార్టీకి చెందిన అభ్యర్థులను ఎంపిక చేసేలా ముందుకు వెళ్తామ ని అన్నారు.స్థానికంగా ప్రజల అండదండలు, పలుకుబడి ఉన్న వ్యక్తుల్ని, గెలిచే అభ్యర్థుల్ని, సామాజిక సమీకరణబట్టి ఎంపికచేసి ఎన్నికల బరిలో నిలబెడతామని పులిపాక ప్రకాష్ బాబు స్పష్టం చేశారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైతే మాపై నమ్మకంతో మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం స్థానిక సంస్థల సమన్వయకర్తగా నియమించారో ఆయన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుని జనసేన అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధులను జనసేన ద్వారా ప్రజలకు అందిస్తామని, అడుక్కోవడం స్థాయి నుంచి శాసించే స్థాయికి జనసేన పార్టీ నాయకులను తయారు చేస్తామని,మైలవరం నియోజకవర్గ రాజకీయ చరిత్ర మారుస్తామని స్పష్టం చేశారు.

## తిరువూరు మున్సిపల్ చైర్మన్ పదవి బీసీలకు కేటాయింపు..

- అర్హత, అనుభవం కలిగిన సీనియర్ నాయకుడు అబ్దుల్ హుస్సేన్‌కు అవకాశం కల్పించాలి!
- పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడికి సముచిత గుర్తింపు ఇవ్వాలి





**తిరువూరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించిన నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజాసేవలో ముందుండే అబ్దుల్ హుస్సేన్‌కు అవకాశం కల్పించాలని పార్టీ శ్రేణులు, మైనారిటీ వర్గాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ, ప్రజల మధ్య ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడు అబ్దుల్ హుస్సేన్. పంచాయతీ బోర్డు సభ్యుడిగా, టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా సేవలందిం చిన ఆయన, తిరువూరు పట్టణంలోని 17వ వార్డు నుంచి రెండుసార్లు కౌన్సిలర్‌గా గెలుపొంది తన ప్రజాబలాన్ని నిరూపించుకున్నారు. మసీదు కమిటీ చైర్మన్‌గా మసీదు అభివృద్ధికి విశేష కృషి చేయడంతో పాటు, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేసిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ ఆయన ఎప్పుడూ ముందుంటారు. గతంలో మున్సిపల్ సమావేశాల్లో అప్పటి అధికార వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు చేపట్టిన అవినీతి, అక్రమాలపై ధైర్యంగా గళమెత్తి ప్రశ్నించిన నాయకుడిగా అబ్దుల్ హుస్సేన్ పేరు తెచ్చుకున్నారు. ప్రజా పోరాటాల్లో తనను నమ్ముకున్న వారికి ఏ ఆపద వచ్చినా అండగా నిలిచి, ధైర్యం నింపే నాయకుడిగా ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.

**పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు.. కష్టపడిన నాయకులకు సముచిత గౌరవం!**

ప్రస్తుతం తిరువూరు మున్సిపల్ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించబడిన నేపథ్యంలో, పార్టీకి ఎన్నో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న అబ్దుల్ హుస్సేన్ లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడికి తగిన గుర్తింపు కల్పించాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాడు తనను నమ్ముకొని ఆపదలో ఉన్న వారికి నేను ఉన్నానని భరోసా కల్పించడంలో అబ్దుల్ హుస్సేన్ ఎప్పుడూ ముందడుగులో ఉంటాడు ప్రజా సమ-స్యలను ఎప్పుడు ఎజెండాగా చేసుకొని సమస్య పరిష్కరించే వరకు వెనుకాడనిది ఆయన నైజం తెలుగుదేశం పార్టీ అబ్దుల్ హుస్సేన్ కు బలం తెలుగుదేశం పార్టీ ఆయన కుటుంబం పార్టీ కొరకు ఎప్పుడు పనిచేయటానికి సిద్ధంగా ఉండే అబ్దుల్ హుస్సేన్ జాతీయ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు యువ నాయకుడు లోకేష్ బాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు తన అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకొని మున్సిపల్ చైర్మన్ టిక్కెట్ కేటాయించవలసిందిగా అబ్దుల్ హుస్సేన్ తిరువూరు మున్సిపాలిటీ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాడు

## బందరు మేయర్ పదవి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలి..

### యాదవ సేవాసంఘం డిమాండ్



**మచిలీపట్నం,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు పీకాక్ రెసిడెన్సీలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పల్లపాటి వెంకట్రావు (చినబాబు) మాట్లాడుతూ బందరు మేయర్ పదవి బీసీ మహిళకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మేయర్ పదవి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి యాదవ సామాజిక వర్గం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి ఎన్నో పోరాటాల్లో పాల్గొనదని కానీ సామాజిక వర్గానికి పార్టీ అంతగా ఉపయోగపడలేదని కావున ఈసారైనా బందరు మేయరు పదవి తమ సామాజిక వర్గానికి కేటాయించి బందరు అభివృద్ధికి తమవంతు కృషి జరిపించగలమని ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుకి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత మొట్టమొదటి బందరు శాసనసభ్యులు తమ సామాజిక వర్గానికి చెందిన బొర్రా వెంకట్ స్వామి తదనంతరం పార్లమెంట్ సభ్యులు కేపీ రెడ్డయ్య మున్సిపల్ చైర్మన్ బచ్చుల అర్జునుడు ల తర్వాత తమ సామాజిక వర్గానికి పెద్దపీట వేయలేదని కానీ ఇప్పుడు అవకాశం వచ్చింది గనుక తమ సామాజిక వర్గానికి మేయర్ పదవి కేటాయించి బందరు అభివృద్ధిలో తమను భాగస్వామి చేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు పల్లపాటి వెంకట్రావు (చిన్నబాబు) బొర్రా శ్రీనివాసరావు గొరిపర్తి రాము అరేపు బుద్దయ్య దేవబోయిన కృష్ణ ఎంపరాల సత్యనారాయణ నీలపాల కృష్ణ బోయిన సత్యనారాయణ గంగుల నాంచారయ్య బోయిన అంతర్వేది డొక్కుతాతారావు డొక్కు వెంకటేశ్వరరావు గొరిపర్తి గోవిందరాజులు తోట నాంచారయ్య గడ్డం సుబ్బారావు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళా పారిశ్రామికవేత్తలకు 'స్త్రీనిధి' భారీ ఊతం

- 48 గంటల్లోనే రు. 3 లక్షల వరకు రుణం
- 3 లక్షల లోపు ఉన్న సబ్సిడీ లోన్స్ ఇప్పుడు స్త్రీ నిధి ద్వారా మంజూరు
- మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- 11 % వడ్డీకే రూ.3 లక్షల స్త్రీనిధి రుణాలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ, అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా 'స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్' ద్వారా ప్రత్యేక మహిళా పారిశ్రామికవేత్తల రుణ పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ప్రతి స్వయం సహాయక సంఘం మహిళకు రూ.3 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని.. ఒక్కో స్వయం సహాయక సంఘం నుంచి గరిష్టంగా ముగ్గురి చొప్పున అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. 48 గంటల్లోనే రుణం మంజూరు అవుతుందని.. వడ్డీ యేడాదికి 11 % మాత్రమే అని మంత్రి తెలిపారు. డిజిటల్, బయోమెట్రిక్ ప్రక్రియతో పాటు 2024-25 నుంచి 8 అక్టోబర్ 2026 వరకు సుమారు 17.96 లక్షల మంది మహిళలకు రూ.14,467.12 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో రూ.4,443.13 కోట్లు వసూలు కాగా.. గ్రామ సంస్థల కోసం రూ.6 కోట్ల విలువైన 30,000 బయోమెట్రిక్ పరికరాల పంపిణీ చేశామన్నారు. 98 % తో ఆదర్శవంతమైన రికవరీ రేటు కూడా నమోదైందని మంత్రి స్పష్టం చేశారు. రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.17 లక్షలకు, గ్రామ సంస్థల పరిమితిని రూ.1.50 కోట్లకు పెంచామన్నారు. పిల్లల చదువులు, వివాహాలకు 4% వడ్డీ రాయితీతో విద్యా, వివాహ రుణాలు మంజూరు చేయడంతో పాటు పథకం కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ రుణాలు, గిరిజన ప్రాంతాల మహిళలకు ప్రత్యేక స్వల్పకాలిక రుణాలు అందిస్తామన్నారు. 2026-27 సంవత్సరపు ఆర్థిక లక్ష్యంలో ఏకంగా రూ.3,000 కోట్లను కేవలం మహిళా పారిశ్రామికవేత్తల రుణాల కోసమే కేటాయించినట్టు మంత్రి పేర్కొన్నారు. రుణగ్రహీత మరణిస్తే కుటుంబానికి ఆసరాగా లోన్ ప్రొటెక్షన్ మరియు ప్రమాదవశాత్తు మరణ సహాయ పథకం వర్తిస్తుందన్నారు. మహిళా సాధికారత, పారిశ్రామికాభివృద్ధి, మరియు డిజిటల్ ఆర్థిక భాగస్వామ్యానికి 'స్త్రీనిధి'ని ఒక ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని తూర్పు బజారున ఉన్నటువంటి శ్రీ దుర్గా మల్లేశ్వర ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మల్లే శ్వర అమ్మ వారి వద్ద మహా అన్న ప్ర సాద వితరణ కార్యక్రమానికీ ముఖ్య అతిధు లుగా ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య హాజరై నారు. పెనుగంచిప్రోలు గ్రామంలోని తూర్పు బజారున దసరా సవరణ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. కావున శ్రీ దుర్గా మల్లేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఎమ్మెల్యే ప్రారంభించిన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యావన్మంది భక్తులు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వినియోగించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతా రామయ్య తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ చైర్మన్ చుంచు రమేష్ బాబు, గింజుపల్లి గోపి చంద్, నీటి సంఘం అధ్యక్షులు యలమందల నరసింహారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్, గింజుపల్లి సురేష్, ముళ్లపాటి ప్రభాకర రావు, శ్రీ దుర్గా మల్లేశ్వర ఉత్సవ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు..

## గుడివాడ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే రాము

- రూ.79 లక్షలతో రెండు వార్డుల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన, 5 ఈవీ వాహనాల ప్రారంభం



**గుడివాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం 21వ వార్డు ఆదర్శనగర్ లో రూ.34 లక్షలు, 14వ వార్డులో రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం పురపాలక కార్యాలయంలో నూతనంగా మంజూరైన 5 ఈవీ చెత్త సేకరణ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. ప్రతి వార్డులో సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో పట్టణ శానిటేషన్ మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కార్మికునికి ఆటోనగర్ యూనియన్ ఆర్థిక సాయం



**గుడివాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** బైక్ ప్రమాదంలో గాయపడిన టైరు వర్కర్ కు ఆటోనగర్ కార్మిక సంఘం అండగా నిలిచింది. పట్టణంలోని పెద్దవీధికి చెందిన సయ్యద్ జలాల్ ఆటోనగర్ ఐదవ రోడ్లో టైరు వర్కర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురై కుడిచేతి మోచేతికి తీవ్ర గాయమైంది. దీంతో ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (కె.403) ఆటోనగర్ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు తమ్మిశెట్టి లక్ష్మణరావు, అధ్యక్షుడు అబ్దుల్ హామీద్ (అమీర్), కోశాధికారి ఆత్మూరి విజయ్ కుమార్, నాయకులు షేక్ మొహిద్దీన్ బాషా, అబ్దుల్ కలీల్, ఉమర్ బేగ్, షేక్ ముక్తార్, కల్వకుంట నాగరాజు, రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం



**గుడివాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** సేవా దృక్పథంతో చేసిన సహాయం మానవాళికి ఎంతో ఉపయోగ పడి ఈ జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా॥ డేవిడ్ ట్విన్ సన్ పేర్కొన్నారు. స్థానిక 13వ వార్డు బాపూజీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు దర్శి సత్యనారాయణ -లక్ష్మి దంపతులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి దంపతులు ఆరోగ్య కేంద్రం నకు మరమత్తులు నిమిత్తం ఇచ్చిన 32,750 రూ॥ విరాళం ముదావహమని పేర్కొన్నారు. టాయిలెట్స్ మరుగు దొడ్డి పైపులైన్ మరమత్తులు నిమిత్తం ఆరోగ్య కేంద్ర ముఖ ద్వారపు గేటు ఫ్లోరింగ్ పనులుకు ఈ విరాళాన్ని వెచ్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు సనకా సుబ్బారావు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులు డా॥ పి.రాధాకృష్ణ, సి.వో. వి.రామారావు ఎ.ఎన్.ఎమ్ లు, అశ కార్యకర్తలు మరియు సెంటరు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ॥ 3 లక్షల సాయం

### -ఎమ్మెల్యే రాము చేతుల మీదుగా ఎల్ఓసి అందజేత



**గుడివాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ప్రమాదంలో గాయపడిన జనసేన కార్యకర్తకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య సాయం అందింది. పట్టణంలోని 5వ వార్డుకు చెందిన జనసేన కార్యకర్త జువ్వాడి తారకరామ పెద్దిరాజు రెండు రోజుల క్రితం బైపాస్ రోడ్డులోని గౌతమ్ స్కూల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన అతనికి ఆపరేషన్ కు లక్షలు ఖర్చవుతుందని తెలియడంతో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త సందు పవన్ విషయాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాము సీఎంఆర్ఎఫ్ కు సిఫారసు చేయగా, రూ.3 లక్షల ఎల్ఓసి మంజూరైంది. సోమవారం ఉదయం బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాము చేతుల మీదుగా ఎల్ఓసీ చెక్కును అందజేశారు. సకాలంలో ఆర్థిక భరోసా కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములకు బాధిత కుటుంబ సభ్యులు, సమన్వయకర్త సందు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు అర్జ కృష్ణ, గడ్డం శ్రీనివాసరావు, బురిడీ శాంతినాయుడు, షేక్ రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్ కంకర లారీలపై చర్యలేవి ....?

- ప్రమాదకరంగా మారుతున్న 30 వ, 65వ జాతీయ రహదార్లు
- ఓవర్ లోడ్ కంకరు,ఇసుక లారీలతో ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు
- ఓవర్ లోడ్ బూడిద,ఇసుక,కంకర లారీ లకు నిబంధనలు వర్తించవటున్న ఆర్ టి ఓ అధికారులు





**జి.కొండూరు,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఆర్ టి ఓ,ఆర్ అండ్ బి, మైనింగ్, పోలీస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఓవర్ లోడ్ కంకర,ఇసుక,లారీల వల్ల 30 వ, 65వ జాతీయ రహదార్లు ప్రమాదకరంగా మారుతున్నాయి.రోడ్లపై ద్విచక్ర వాహనదారులు, పాద చారులు ఇబ్బంది పడుతున్నారు.డ్రైవర్ క్యాబిన్ పైభాగం వరకు లారీలలో కంకరు, ఇసుక,బూడిద లోడ్ చేయడం వల్ల ఆ బూడిద, ఇసుక, కంకరు లారీల వెనక వచ్చే ద్విచక్ర వాహనదారుల కళ్ళు దుమ్ము,ధూళి, ఇసుకతో నిండిపోతున్నాయి.దీంతో వాహనాలు నడప డానికి ఇబ్బంది పడుతున్నారు.మరోవైపు కంకరు,ఇసుక,బూడిద లారీలకు ఓవర్ లోడ్ నిబంధనలు వర్తించని ఆర్ టి ఓ అధికారులు చెబుతున్నారు.రోడ్ రవాణా నిబంధనలను తుంగలో తొక్కి లారీల యాజమాన్యాలు తమ లారీల ను ఓవర్ లోడుతో జాతీయ రహదారు లపై యథేచ్ఛగా తిప్పుతున్నారు.అయినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవటం విడ్డూరంగా ఉందని ప్రయాణి కులు,వాహన చోదకులు విమర్శిస్తున్నారు. లారీల ఓనర్ ల నుంచి నందిగామ, విజయవాడ,ఉయ్యూరు,గుడివాడ ఆర్టీఏ అధికారులకు నెలవారీ మామూళ్లు అందుతుంటే ఇంక ఎందుకు చర్యలు తీసుకుంటారని ప్రయాణి కులు పెదవి విరుస్తున్నారు.కనీసం స్పెషల్ విజిలెన్స్ అధికారులు కూడా ఓవర్ లోడ్ కంకర, ఇసుక లారీలపై చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు,వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా కంకర లారీలు పగలనక,రాత్రనక నిత్యం జాతీయ రహదారులపై తిరుగుతున్నా యి.అతివేగంగా వెళుతూ అదుపుతప్పి పల్టీ కొడుతున్నాయి. మంగళవారం కూడా 65వ జాతీయ రహదారి పై ఇబ్రహీంపట్నం సమీపంలోని తుమ్మలపాలెం చెక్ పోస్ట్ వద్ద కంకర లారీ అదుపుతప్పి బోల్తా పడింది. మరోవైపు ఓవర్ లోడ్ తో వెళుతున్న బూడిద లారీల వెనుక భాగం డోర్ నుంచి తడిగా ఉన్న బూడిద రోడ్డు పొడవునా కారుతుంది.రోడ్డు పై పడిన బూడిద తడి ఆరిపోయిన తరువాత రోడ్డు మొత్తం దుమ్ముతో నిండి పోతుంది.ఈ బూడిద గాలిలో కలిసి వాహన దారుల కళ్ళల్లో పడుతుంది.దీంతో డ్రైవింగ్ కష్టంగా మారుతుంది.రహదారిపై వెళ్లే చిన్నాచితకా వాహనాలను ఆర్ టి వొ అధికారులు, పోలీసు లు ఆపి ఫైన్ లు వేస్తున్నారు.మరి ఓవర్ లోడ్ బూడిద లారీలను ఎందుకు ఆపడంలేదని ప్రయాణికులు,ద్విచక్ర వాహనదారులు ప్రశ్నిస్తు న్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఓవర్లోడ్ కంకరు,బూడిద,ఇసుక,లారీలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# వ్యవసాయ వ్యర్థాలతో బయోచార్.. ఏఐతో నేల ఆరోగ్య పర్యవేక్షణ!

- తోటపల్లిలో 'ప్రాజెక్ట్ ధరిత్రి' ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి
- రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా నూతన సాంకేతిక పరిజ్ఞానం



**ఆగిరిపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** వ్యవసాయ వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేల ఆరోగ్యాన్ని పర్యవేక్షించి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా 'ప్రాజెక్ట్ ధరిత్రి'ని ప్రారంభించినట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అమరావతి ఫౌండేషన్‌లోని గ్రాసూట్ ఇన్నోవేషన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఈ ప్రాజెక్టును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో 150 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ వ్యర్థాల నుంచి బయోచార్ తయారీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) సాంకేతికతలతో నేల పరిస్థితుల పర్యవేక్షణపై ఈ ప్రాజెక్టు ప్రధానంగా దృష్టి సారించనుంది. ఇందుకోసం సంబంధిత స్టార్టప్ సంస్థలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో ప్రయోగాలు నిర్వహించనున్నాయి. నేల ఆరోగ్యంపై ప్రభావం, వ్యవసాయ నిర్వహణలో మార్పులు, రైతులకు ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా అంచనా వేయనున్నట్లు మంత్రి తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసి, క్షేత్రస్థాయిలో ఆచరణాత్మక ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ అగ్రి మిషన్ వైస్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, స్టార్టప్ ప్రతినిధులు, రైతులు, ఇన్నోవేషన్స్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో ఘనంగా దసరా సెలబ్రేషన్స్



**విజయవాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** విజయవాడలోని ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో దసరా పండుగను పురస్కరించుకుని ఘనంగా దసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు కోలాటం, జానపద గీతాలకు నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సుంకసాని గోపిచంద్ మాట్లాడుతూ, తమ కళాశాలలో ప్రతి పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు. తెలుగు వారి ముఖ్యమైన పండుగైన దసరా సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించడంతో పాటు, వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకునే పండుగ దసరా అని, దీనినే విజయదశమి అని కూడా పిలుస్తారని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని వివరించారు.దుర్గాదేవి



మహిషాసురుడిని సంహరించిన సందర్భాన్ని, శ్రీరాముడు రావణుడిపై విజయం సాధించిన ఘట్టాన్ని ఈ పండుగతో అనుసంధానిస్తూ ప్రజలు విజయదశమిని ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ అనన్య, అకడమిక్ డీన్ క్రాంతి కుమార్, నంద కిషోర్, ప్రిన్సిపాల్ చంటిబాబు, ఏజీఎం కాల్విన్ మెజిస్టీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు

- రెండు తెలుగు రాష్ట్రాలకు శ్రీశైలం ప్రాజెక్టు గర్వకారణం
- ఇంజినీరింగ్ పటిష్ఠత, విద్యుత్ ఉత్పత్తి, బహుముఖ ప్రయోజనాలకు గుర్తింపు
- సీఎం చంద్రబాబు ముందుచూపుతో అందుబాటులోకి పట్టిసీమ ప్రాజెక్టు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు గర్వకారణమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. డ్యామ్ నిర్మాణ పటిష్ఠత, జలవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, సాగు, తాగు నీటి అవసరాలకు అందిస్తున్న సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. శ్రీశైలం జలాశయం దశాబ్దాలుగా భారీ వరదలను తట్టుకుంటూ ప్రజలకు సేవలందిస్తోందని మంత్రి తెలిపారు. ఇది కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మాత్రమే కాదని, లక్షలాది మంది తాగునీటి అవసరాలతో పాటు లక్షల ఎకరాల సాగునీటి అవసరాలను తీరుస్తున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు అని వివరించారు. కృష్ణా జలాల వినియోగంలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో విశేషమైన ప్రాధాన్యం కలిగి ఉందన్నారు.

**పట్టిసీమతో రాయలసీమకు ప్రయోజనం..** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పట్టిసీమ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావడం వల్ల శ్రీశైలం జలాలను రాయలసీమ అవసరాలకు మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని గొట్టిపాటి పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు ఇప్పటివరకు సుమారు 500 టీఎంసీల నీటిని అందించడం వల్ల శ్రీశైలం జలాలను రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. కృష్ణా డెల్టా రైతులకు అవసరమైన నీటిని అందిస్తూనే రాయలసీమ ప్రాంత అవసరాలకూ శ్రీశైలం జలాశయం అండగా నిలుస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించడం, ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా నీటిని సద్వినియోగం చేయడంలో ముఖ్యమంత్రి ముందుచూపు స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

# అంబేద్కర్‌కు మంత్రి, ఎంపీ ల ఘన నివాళులు



**ఆగిరిపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం అడవి నెక్కలం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడి నుంచి ప్రధానమంత్రి వరకు రాజ్యాంగం ద్వారానే పదవులు సంక్రమిస్తున్నాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానత్వం, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలన్నదే అంబేద్కర్ ఆశయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్.. పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం



**విజయవాడ,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల పదవీకాలాన్ని మరో రెండు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు తమ విధుల్లో కొనసాగనున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పాలనాపరమైన అభివృద్ధి పనుల అమలుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వాటిని మరింత వేగవంతం చేసే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పదవుల్లో ఉన్న నేతల పనితీరు, శాఖల మధ్య సమన్వయం ఆధారంగా ఈ పొడిగింపు వర్తిస్తుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ పొడిగింపు కాలంలో ప్రజాసేవలో మరింత చురుగ్గా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ పొడిగింపుతో అభివృద్ధి పనుల కొనసాగింపునకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నారు.

# విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ప్రత్యేక ధన్యవాదాలు
- విలేకర్ల సమావేశంలో గొల్లపూడి వెంకట నారాయణ, రామిశెట్టి నారాయణస్వామి



**జి.కొండూరు(చెవుటూరు),అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీ యుడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని అపార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని చెవుటూరు గ్రామానికి చెందిన గొల్లపూడి వెంకటనారా యణ, రామిశెట్టి నారాయణస్వామి తెలిపారు.చెవుటూరు గ్రామంలోని తన నివాస గృహంలో మంగళవారం గొల్లపూడి వెంకటనారాయణ, రామిశెట్టి నారాయణస్వామి ఆ పార్టీ సీనియర్ నాయకులు గ్రామానికి చెందిన పార్టీ మాజీ కార్యదర్శి, యూనిట్ మాజీ ఇంచార్జ్ చట్టు రవి, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి ఆదాం, మాజీ బూత్ కన్వీనర్ కోలా స్వామి, యర్రంశెట్టి పుల్లారావు, ఉమ్మడి రవి తదితరు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటనారాయణ, నారాయణ స్వామి మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాల మధ్య ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరి కృషి ఎంతో అభినందనీ యమని కొనియాడారు.పార్టీ సీనియర్ నాయకు లు చెట్టు రవి, ప్రత్తిపాటి ఆదాం,కోలా స్వామి, గరిమెళ్ళ శ్రీనివాసరావు, ఉమ్మడి రవి,యర్రంశెట్టి పుల్లారావు, షేక్ పుల్లయ్య,లింగాల చింతయ్య లు తమ పూర్తి సహకారం అందించారని సమష్టి కృషితోనే ఈ వేడుక ఇంతటి ఘన విజయాన్ని సాధించిందన్నారు.మైలవరం నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమం విజయవంతంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ప్రత్యేక ధన్యవాదాలు:** ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు కి గొల్లపూడి వెంకటనారాయణ,రామిశెట్టి నారాయణ స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాకతో గ్రామంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణం తలపించిందని పేర్కొన్నారు. అలాగే ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ కు గ్రామ పార్టీ తరఫున గొల్లపూడి వెంకటనారాయణ,రామిశెట్టి నారాయణ స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో ఏలూరు జిల్లా క్రీడాకారుల ప్రతిభ

- జాతీయ స్థాయి పోటీలకు ముగ్గురు విజేతల ఎంపిక



**ఆగిరిపల్లి,అక్టోబర్ 13 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా యోగా అసోసియేషన్ తరఫున అక్టోబర్ 10, 11 తేదీల్లో కావలిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. 8--14 బాలుర విభాగంలో చి. సురేంద్రబాబు ద్వితీయ స్థానం, 14--18 బాలికల విభాగంలో జె. హారిక ద్వితీయ స్థానం, 24--30 బాలికల విభాగంలో కె. తపస్వి తృతీయ స్థానం సాధించారు. 8--14 బాలుర విభాగంలో టి. యశోదర్ ఐదో స్థానం, జి. శ్రీ నికేతన్ ఆరో స్థానం, 8--14 బాలికల విభాగంలో కె. ఐశ్వర్య ఏడో స్థానం సాధించారు. 30--40 పురుషుల విభాగంలో పి. కనక భూషణం ఐదో స్థానం, జి. గోపి ఆరో స్థానం, 40--50 మహిళల విభాగంలో టి. ధనలక్ష్మి తొమ్మిదో స్థానం సాధించారు. ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ముగ్గురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను ఏలూరు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు యండూరు నరసింహమూర్తి, కార్యదర్శి బొద్దూరు సాంబశివరావు, కోశాధికారి ఏపీవీ బ్రహ్మచారి, అసోసియేషన్ సభ్యులు అభినందించారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, షీల్డులు అందజేశారు. అలాగే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గురు పేదవారికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ప్రోత్సాహక నగదు అందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188